# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459

సంపుటి: 01 | సంచిక: 275 | హైదరాబాద్ | శుక్రవారం | 21-03-2025 | పేజీలు: 08



## అసూయ, ద్వేషం, ఆశ.. ఓటమికి కారణమైంది

### యాదాద్రి, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, మెడికల్ కాలేజీలు కట్టాం

- బీఆర్ఎస్ కార్యకర్తలు ఫినిక్స్ పక్షుల్లా పోరాడుతున్నారు
- అయినా ఈ మూడింటి వల్ల ఓడిపోయాం
- కేసీఆర్ హయాంలో రాష్ట్ర సంపద పెరిగింది
- యూట్యూబ్ లు పెట్టుకుని విష ప్రచారం చేశారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


తెలంగాణ బ్యూరో, మార్చి 20(ప్రజాక్షేత్రం)::

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు ఓ సింగర్ చెప్పినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో

మిగతా 2వ పేజీలో

## ఉగాది నుంచి రేషన్ బియ్యం ఇస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఖమ్మం జిల్లా
- పెనబల్లి మండలంలో పర్యటన
- రామచంద్రపురంలో
- ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



02

## హీరో రానా, విజయ్ దేవరకొండపై కేసు

- బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారంటూ ఫిర్యాదు
- పెద్ద ఎత్తున సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినట్లు గుర్తింపు
- శ్రీముఖి, విష్ణుప్రియ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మీ, నిధి అగర్వాల్ పై కేసు

02

## పదేళ్ల నిరీక్షణకు తెర..

- 922 మందికి ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు
- దశాబ్దకాలం ఎదురు చూశారన్న సీఎం
- ఉద్యోగ బాధ్యత అనిర్వచనీయ ఆనందమని స్పష్టం
- జడ్పీటీసీ అయినప్పుడు ఎంతో సంతోషపడ్డన్న రేవంత్

02






## గ్లోబల్ వేదికగా తెలంగాణ

- హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు..
- తెలంగాణ పర్యాటకానికి పెరుగుతున్న ప్రాధాన్యత
- మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉంది
- ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు : మంత్రి జూపల్లి

02



### మెదక్ జిల్లాలో

## ఫేక్ బాబా అరెస్ట్

- తెలంగాణ వ్యాప్తంగా బాబా ముసుగులో మహిళలపై అత్యాచారం
- మహిళలకు మత్తుమందు ఇచ్చి అత్యాచారాలకు పాల్పడుతున్న కేటుగాడు
- నిందితుడి నుంచి 2 సెల్‌ఫోన్లు స్వాధీనం
- దొంగబాబాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

02



## హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట..

ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్ కొట్టివేత



02

## తెలంగాణ బడ్జెట్ దేశానికే ఆదర్శం

- నలభై ఏండ్ల ప్రజా జీవితంలో ప్రగతిశీల బడ్జెట్ నిన్న చూశా
- తెలంగాణ బడ్జెట్ దేశానికే ఆదర్శంగా ఉంది
- ఆర్థిక ఇబ్బందులు అధిగమించి రూపొందించారు
- బీఆర్ఎస్ నుంచి రూ.7 లక్షల కోట్ల అప్పు
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు



02

## గ్లోబల్ వేదికగా తెలంగాణ

- హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు..
- తెలంగాణ పర్యాటకానికి పెరుగుతున్న ప్రాధాన్యత
- మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉంది
- ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు : మంత్రి జూపల్లి

హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు.

మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు.

తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు.



## మెదక్ జిల్లాలో ఫేక్ బాబా అరెస్ట్

- తెలంగాణ వ్యాప్తంగా బాబా ముసుగులో మహిళలపై అత్యాచారం
- మహిళలకు మత్తుమందు ఇచ్చి అత్యాచారాలకు పాల్పడుతున్న కేటుగాడు
- నిందితుడి నుంచి 2 సెల్‌ఫోన్లు స్వాధీనం
- దొంగబాబాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు


మెదక్ మార్చి 20(ప్రజాక్షేత్రం):

తెలంగాణ వ్యాప్తంగా ఆధ్యాత్మిక వేషధారణలో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఒక దొంగబాబా అరెస్ట్ అయ్యాడు. మెదక్ జిల్లాలో పట్టుబడ్డ ఈ నిందితుడు, తనను "బాపు స్వామి"గా పరిచయం చేసుకుంటూ, ముఖ్యంగా మహిళలను టార్గెట్ చేసి లైంగిక దాడులకు పాల్పడుతున్న ఘోర నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నిందితుడు తనను మహాత్ముడిగా చిత్రీకరించుకుంటూ, కుటుంబంలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడితే తాను శక్తివంతమైన పూజలు చేసి నయం చేస్తానని నమ్మించాడు. తనను విశ్వసించిన మహిళలకు ప్రత్యేక పూజల పేరుతో మత్తుమందు ఇచ్చి, స్పృహ కోల్పోయిన తర్వాత లైంగిక దాడులకు పాల్పడేవాడు.

దొంగబాబా తన పూజల సమయంలో నిమ్మకాయలలో నిద్రమాత్రలు కలిపి మహిళలకు వాసన చూపించి, వాటిని తాగిస్తాడు. స్పృహ కోల్పోయిన తర్వాత వారి అసహాయ పరిస్థితిని ఆసరాగా చేసుకుని లైంగిక వేధింపులకు పాల్పడేవాడు. అంతేకాదు, ఆ దృశ్యాలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసి, బాధితులను బెదిరించేవాడు.

పోలీసులు నిందితుడి నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, వాటిలో వందలాది మహిళల వీడియోలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సంఘటన తాలూకు విచారణలో అనేక మంది బాధితులు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు, ఇంకా ఎక్కువ వివరాలను వెలికితీయేందుకు దర్యాప్తును వేగవంతం చేశారు.

ఇటీవల కాలంలో ఇలాంటి మోసపూరిత వ్యక్తులు, ఆధ్యాత్మికతను అడ్డుపెట్టుకుని అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ప్రజలు అటువంటి వంచనలకు గురికాకుండా, ఎవరినైనా తమ అనుభవాలను బయటపెట్టాలని, అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ధర్మం పేరుతో, భక్తిని అడ్డుపెట్టుకుని లాభదోపాలు చూసే వారిపై నిశితంగా పరిశీలన చేయడం అవసరం. ఆధ్యాత్మికతను వ్యాపారంగా మార్చే, విశ్వాసాన్ని మోసం చేసే వ్యక్తులను గుర్తించి, సమాజం తమదైన విధంగా బాధితులకు అండగా నిలవాలి. శ్రద్ధతో కాకుండా, సందేహంతో ఆలోచించండి - ఎందుకంటే నిజమైన ఆధ్యాత్మికత ఎప్పుడూ స్వచ్ఛంగా ఉంటుంది.





## అసూయ, ద్వేషం, ఆశ.. ఓటమికి కారణమైంది

మొదటిపేజి తరువాయి



అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. రామాయణంలో కట్టె, కొట్టె, తెచ్చె అన్నట్టు సింపుల్‌గా చెప్తా అని ఇలా చెప్పిండు.. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోవడానికి అసూయ, ద్వేషం, ఆశ పని చేశాయని చెప్పిండు.

**అసూయ ద్వేషం తోనే ఓడగొట్టారు**

అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వం పై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు..నేను పదిహేను వేలు వేస్తా..ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారు అని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.

**కేసీఆర్ హయాంలో సంపద పెరిగింది**

కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ఇదివరకు ఎవరికి భార్యాలు పిల్లలు లేరట. ఈయనకు మాత్రమే ఉన్నారట. నాయకులను నీచంగా వికృతంగా మాట్లాడి.. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**కార్యకర్తలపై ప్రశంసల వర్షం**

అధికార కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ కార్యకర్తలు ఫినిక్స్ పక్షిలా పోరాటం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు కాంగ్రెస్‌కు, ఇటు బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు.

## తెలంగాణ బడ్జెట్ దేశానికే ఆదర్శం

- నలభై ఏండ్ల ప్రజా జీవితంలో ప్రగతిశీల బడ్జెట్ నిన్న చూశా
- తెలంగాణ బడ్జెట్ దేశానికే ఆదర్శంగా ఉంది
- ఆర్థిక ఇబ్బందులు అధిగమించి రూపొందించారు
- బీఆర్ఎస్ నుంచి రూ.7 లక్షల కోట్ల అప్పు
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):

నలభై ఏళ్ల ప్రజా జీవితంలో ప్రగతిశీల బడ్జెట్ నిన్న చూశానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ బడ్జెట్ దేశానికే ఆదర్శంగా ఉందని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించి బడ్జెట్ రూపొందించారని..ఎన్నికల వాగ్దానాలను కాకుండా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి రూ.7 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిందని.. గత ప్రభుత్వం అమలు చేసిన ఏ ఒక్క కార్యక్రమైనా తమ ప్రభుత్వం నిలిపివేసిందా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధులో అనర్హులకు కూడా ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బులు ఇచ్చారని విమర్శించారు. రైతులను అప్పుల ఊబి నుంచి బయటకి లాగాలనే రుణమాఫీ చేశామన్నారు. కేసీఆర్ చేసింది వడ్డీ మాఫీ మాత్రమే అని.. రుణమాఫీ చేయలేక కేసీఆర్ చేతులు ఎత్తేశారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల్లో రెండు మాత్రమే అమలు కాలేదని.. అవి కూడా అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

"కేసీఆర్ ఎప్పుడైనా వ్యవసాయ కూలీల గురించి ఆలోచించారా? ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఉచిత విద్యుత్ వల్ల తెలంగాణలో దాదాపు ఎనభై శాతం మందికి ఉపయోగపడుతోంది. కేసీఆర్ హయాంలో ఉప ఎన్నికలు ఎక్కడొస్తే అక్కడ రేషన్ కార్డులు ఇచ్చారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ పొందిన వాళ్ళకి కూడా కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఒక సంవత్సరంలో 90 శాతం ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణలో ఉన్న కాంగ్రెస్. దళితుల్లో ఇప్పటివరకు రిజర్వేషన్ పొందని వాళ్ళకి అవకాశం కల్పించేందుకు ఒక అడుగు వేశాం. వర్గీకరణ చేసింది రాజకీయ ప్రయోజనం కోసం కాదు. సోషల్ రెస్పాన్సిబిలిటీతోనే." అని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పంజాగుట్ట పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌ను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రియల్ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఫోన్‌ట్యాపింగ్ కేసును కొట్టివేయాలని కోరుతూ హరీశ్‌రావు హైకోర్టులో (High Court) పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై 27న వాదనలు పూర్తయ్యాయి. తాజాగా పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం తీర్పును వెలువరించింది.

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది దామ శేషాద్రినాయుడు, న్యాయవాది ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి తమ వాదనలు వినిపిస్తూ.. చక్రధర్‌గౌడ్ తరఫున ప్రభుత్వం వకాల్తా తీసుకున్నట్టుగా వాదనలు ఉన్నాయని తప్పుపట్టారు. కేసు దర్యాప్తు అధికారి ఎడాపెడా అరెస్ట్ చేసి నిందితులను భయభ్రాంతులకు గురిచేశారని, వాళ్లను భయపెట్టి బలవంతంగా తమకు కావాల్సిన రీతిలో వాంగ్మూలాలు తీసుకొని ఈ కేసులో హరీశ్‌రావును ఇరికించే కుట్ర చేస్తున్నారని చెప్పారు. చక్రధర్‌గౌడ్‌పై లైంగికదాడి సహా మొత్తం 11 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.



## హీరో రానా, విజయ్ దేవరకొండపై కేసు

- బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారంటూ ఫిర్యాదు
- మియాపూర్ లో కేసు నమోదు
- కీలక మలుపు తీసుకున్న వ్యవహారం
- పెద్ద ఎత్తున సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినట్లు గుర్తింపు
- శ్రీముఖి, విష్ణుప్రియ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్ పై కేసు

హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):

రాష్ట్ర వ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న వాళ్లపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ వ్యవహారంలో ప్రముఖ సినీ నటులపై మియాపపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు.

**కేసు నమోదైన వారిలో సినీ ప్రముఖులు వీరే..**

రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## జడ్పీటిసి హరినాధరాజు తనను మోసం చేశారంటూ డీజీపీని కలిసి ఫిర్యాదు చేసిన సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు

ఏలూరు జిల్లా,మార్చి 20 (ప్రజాక్షేత్రం):లింగపాలెం మండలంలోని ములగలంపాడు భూముల కొనుగోలు వ్యవహారంపై లింగపాలెం జడ్పిటిసి హరినాధరాజ్ తనను మోసగించి రూ.1 కోటికి పైగా కాజేసాడంటూ లింగపాలెం మండలం ములగలంపాడు సర్పంచ్గం ఈనుగంటి.రాజేష్ బాబు డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు ఫిర్యాదు చేశారు.ఈ సంఘటన చర్చనీయాంశమయ్యింది.ఈ సంఘటనకు సంబంధించి ములుగలంపాడు సర్పంచ్ రాజేష్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఒంగోలులోని 22 ఏకి సంబంధించిన భూములను ఇప్పిస్తానంటూ జడ్పిటిసి తన వద్ద నుంచి రూ50లక్షలు ఒక్కసారి, రెండోసారిరూ60 లక్షలు తీసుకున్నాడని తెలిపారు. డబ్బు తీసుకున్న ఈయన భూములు ఇప్పించలేదని ,తిరిగి డబ్బులు చెల్లించలేదని పేర్కొన్నారు.తనకు జరిగిన అన్యాయంపై డీజీపీని కలిసి న్యాయం చేయాలని ఫిర్యాదు చేశానని సర్పంచ్ తెలిపారు. తన ఫిర్యాదుపై దర్యాప్తు చేయాలని ఎస్పీని ఆదేశించారని,ఎస్పీ జంగారెడ్డిగూడెం డిఎస్పిని ఆదేశించారని వెల్లడించారు.తాను ఆర్థికంగా నష్టపోయానని అధికారులు తనకు న్యాయం చేస్తారనే నమ్మకంతో ఉన్నానని,ఈ సందర్భంగా ఈయన విలేకరులకు తెలిపారు.డీజీపీకి ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదులో జడ్పిటిసి కి సంబంధించిన పలు వ్యవహారాలపై ఫిర్యాదులో పేర్కొన్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ ఫిర్యాదుకు సంబంధించిన వివరాలపై డిఎస్పి రవిచంద్రన్ విలేకరుల కోరగా సర్పంచ్ ఫిర్యాదు చేసింది వాస్తవమేనని తెలిపారు.దీనిపై దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పి పేర్కొన్నారు.ఈ సంఘటన వెలుగులోకి రావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒకే పార్టీలో ఉన్న కీలక నాయకులు మధ్య వచ్చిన ఈ వివాదంపై రాజకీయ వర్గాలలో ఆసక్తి నెలకొంది.వీరిరువురు వైసిపికి చెందిన వారు కావటం విశేషం.ఈ వివాదం పరిష్కారానికి పార్టీలోని కొందరు పెద్దలు దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవటంతో పోలీసులు వరకు వెళ్ళింది.ఈ ఫిర్యాదుకు సంబంధించి ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఆసక్తిగా చర్చించు కుంటున్నారు.



## పదేళ్ల నిరీక్షణకు తెర..

- 922 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత..
- దశాబ్దకాలం ఎదురు చూశారన్ని సీఎం
- ఉద్యోగ బాధ్యత అనిర్వచనీయ ఆనందమని స్పష్టం
- జడ్పీటీసీ అయినప్పుడు ఎంతో సంతోష పడ్డన్న రేవంత్

హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):




పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ విభాగాల్లో వివిధ పోస్టులకు ఎంపికైన 922 మందికి అభ్యర్థులకు నేడు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన కొలువుల పండుగ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిల్డ్ నౌ పోర్టల్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. అభ్యర్థులు నియామక పత్రాలు గురించి దశాబ్దకాలం ఎదురుచూశారన్నారు. ఉద్యోగ బాధ్యత అనిర్వచనీయ ఆనందాయకమని తెలిపారు. "నేను జడ్పీటీసీ అయినప్పుడు ఎంతో సంతోష పడ్డ. సీఎం అయినప్పటి కంటే ఎక్కువ అప్పుడే సంతోష పడ్డ. కొందరికి అవకాశాలు రావు. మీకు కూడా ఇదీ తీపి గుర్తుగా ఉంటుంది. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం 2015 నుండి ఇవ్వలేదు. క్రమం తప్పకుండా చేయాల్సిన బాధ్యత ఇది." అని సీఎం స్పష్టం చేశారు.

గతంలో కొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేసి.. వెనకాల నుంచి కోర్టులో కేసులు వేయించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. పదేళ్లు.. మీరు మీ కుటుంబమే పంచభక్ష పరమాన్నం తిన్నారని విమర్శించారు. "ఈ పిల్లలు సంతోషం మీకు పట్టలేదు. మీ ఇంట్లో మీ పిల్లలను నిజామాబాద్ ఎంపీ గా... కరీంనగర్ ఎంపీ గా ఓడిపోయారు. ఆరు నెలలు తిరగక ముందే కారుణ్య నియామకాలు చేశారు. మీకు పేదల మీద కారుణ్యం ఎందుకు చూపలేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని అనుకున్నారు.. గత ప్రభుత్వ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు.. గత ప్రభుత్వం ఎన్ని నియామకాలు చేపట్టింది.. ఎన్ని పరీక్షలను సజావుగా నిర్వహించింది.. మీ కుటుంబ సభ్యుల సమక్షంలో నియామక పత్రాలు ఇచ్చింది మా ప్రభుత్వం.. 10 నెలల్లో మేము చేసిన పనులను.. 10 ఏళ్లలో మీరు ఎందుకు చేయలేదు.. ఈ నోటిఫికేషన్లు అన్నీ మేము ఇచ్చినవే అని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు.. మీ కుటుంబంలో వారిని ప్రజలు తిరస్కరిస్తే.. 6 నెలల్లోనే వేరే పదవులను కేసీఆర్ ఇచ్చారు. వాళ్ళ హయంలో పెదొాలకు అనుమతులు కావాల్సి ఉండే. పెద్దోళ్ళకు అనుమతులు అసలే అక్కరకు లేదు అన్నట్టు పని చేశారు. భూమి చెరువులో ఉందా.. నాలాలో ఉందా.. తెలియదు. ఇప్పుడు ఎంత పెద్దోడు ఐనా.. బిల్డ్ నౌ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాల్సిందే. పారదర్శక పాలన ఇవ్వాలని ఇవన్నీ చేస్తున్న. తెలంగాణ మోడల్ కావాలని న ఆలోచన. " అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఉగాది నుంచి రేషన్ బియ్యం ఇస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఖమ్మం జిల్లా పెనబల్లి మండలంలో పర్యటన
- రామచంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):



ఉగాది నుంచి ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పెనుబల్లి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి రామచంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం 15 నెలలు పూర్తి చేసుకుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చామని ఇందుకుగాను ఇప్పటి వరకు 5,450 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని పేర్కొన్నారు. రూ. 20,676 కోట్ల రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. ఏడాదిలోనే 56 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.

## బీసీ రిజర్వేషన్ పెంపు పై హర్షం వ్యక్తం చేసిన మండల బీసీ అధ్యక్షులు



**వలిగొండ,మార్చి 20(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ,గురువారం రోజున స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసి , బి సి రిజర్వేషన్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ బిల్లు పై సహకరించిన, అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు, వెంటనే ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పబ్బు ఉపేందర్ బోస్ ,మాజీ ఎంపీపీ నూతన రమేష్,రాజు మార్కెట్ డైరెక్టర్ దానయ్య, కంకలకుష్టయ్య,మాజీ ఎంపీటీసీ మల్లేశం,చిత్తాపురం నరసింహ,బడిగే మహేందర్ పాల్గొన్నారు.

## పఠాన్ పీర్ అహ్మద్ ఖాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ డివిజన్

**జంగారెడ్డి గూడెం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**

**ఏలూరు జిల్లా,మార్చి 20 (ప్రజాక్షేత్రం):**జంగారెడ్డిగూడెం గ్రామంలో ముస్లిం సోదర సోదరీమణులకు పఠాన్ పీర్ అహ్మద్ ఖాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన డివిజన్ జంగారెడ్డిగూడెం ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఆత్మీయ సమావేశాన్ని జంగారెడ్డిగూడెం గ్రామంలో ఆలపాటి గంగాభవాని కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటుచేసి ముస్లిం సోదరా సోదరా సోదరీమణులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఈఈ సల్మాన్ రాజుకు దైవ గ్రంథ కురాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఈఈ ఏలూరు ముస్లిం సోదర సోదరీమణులు ట్రాన్స్కో సిబ్బంది పాల్గొన్నారు.



## బోరు మోటర్ మంజూరు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కృతజ్ఞతలు



**చండూరు,మార్చి 20(ప్రజాక్షేత్రం):**చండూర్ మండలం పుల్లెంల గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి సమస్యను ఉందని స్థానిక ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన నిధుల నుంచి సింగిల్ ఫేజ్ బోరు మోటర్ ని మంజూరు చేశారు.ఈరోజు ఎస్సీ కాలనీలో బోరు మోటర్ ని బిగించి నీటి సమస్య పరిష్కారం చూపిన ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు మందడి శంకర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు పాలకూరి భిక్షమయ్య,మాజీ ఎంపీటీసీ సీత యాదయ్య,ఇరిగి బుచ్చయ్య,వెంకన్న,పోలె రవి,పెసర్ల యాదయ్య,సిద్దూ, సుఖేందర్,ఇరిగి సైదులు,పోలె సాయిలు,చెడుబుద్ధి సాయిలు,సీత రాజీవ్ పంచాయతీ కార్యదర్శి ప్రభువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం,మార్చి 20(ప్రజాక్షేత్రం):**ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామం లో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎఎన్ఆర్ ఈజీ ఎస్ మంజూరైన రూ.18 లక్షలు నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ మహమ్మద్ అజ్గర్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 18 లక్షలు అడిగిన వెంటనే నిధులు కేటాయించడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మరియు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్కకి న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాకధాని కన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు పురుషోత్తం యాదవ్ ఊరుకొండ రాజు కొట్టే శ్రీనివాసరావు వాకధాని చెన్నారావు పంచాయితీ కార్యదర్శి దేగల సురేష్ మాజీ వార్డు మెంబర్లు మారుతి వీరయ్య సయ్యద్ రఫీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ నజీర్ సయ్యద్ నాగుల్ మీరా వాకదాని రాంబాబు చెరుకూరి నాగేశ్వరరావు నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

## వై.వి.సుబ్బారెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆనం అరుణమ్మ,ఆనం విజయకుమార్ రెడ్డి



**విజయవాడ,మార్చి 20 (ప్రజాక్షేత్రం):**బుధవారం నాడు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మరియు నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నెల్లూరులోని వై.వి.సుబ్బారెడ్డి సోదరులు వై.హనుమారెడ్డి ని వారి నివాసం నందు వారి కుటుంబ సభ్యులని కలుసుకుని వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్,మాజీ కార్పొరేటర్, నెల్లూరు రూరల్ వై.ఎస్.ఆర్.సిపి మున్సిపల్ విభాగ అధ్యక్షుడు నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు(RSR),రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్,నెల్లూరు రూరల్ నియోజకవర్గ పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షుడు వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం

**బషీరాబాద్ మార్చ్ 20 (ప్రజాక్షేత్రం)** బషీరాబాద్ మండల పరిధిలోని దామర్చేడ్ గ్రామంలో గురువారము స్వామి వివేకానంద విగ్రహం దగ్గర ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చిత్రపటాలకు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలోనే చారిత్రాత్మక బిల్లు బీసీలకు 42% రిజర్వేషన్ దీని ద్వారా వెనకబడిన తరగతుల వారికి విద్యా ఉద్యోగ రంగాలలో అవకాశాలకు మార్గం సుగమం అవుతుందని బషీరాబాద్ మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ అన్నారు. ఒక మంచి కార్యక్రమాన్ని చేసినప్పుడు ప్రోత్సహించకపోయినా పరవాలేదు కానీ విమర్శించడం సరికాదని అన్నారు. ప్రతిపక్షాలు అనవసరమైన రాద్ధాంతం చేయడం మానుకోవాలని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ సురేష్ గౌడ్, జగదీష్, ఫయాజ్, చాంద్ పాషా, కుమ్మరి శామప్ప, నల్లల సాయప్ప, ఎర్రబాబు, మాల రాములు, రవి, వడ్ల శివ, శ్రీశైలం, అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ ఎఫ్ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన గౌతం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గుర్రంపోడు విద్యార్థులు




**గుర్రంపోడు,మార్చి 20(ప్రజాక్షేత్రం):**శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో భాగంగా మా గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గుర్రంపూడ్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మరియు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి మరియు రెండవ బహుమతి పొందడం జరిగింది. ఇట్టి కార్యక్రమం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో బహుమతించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులు ప్రతి సంవత్సరం వివిధ పోటీ పరీక్షలు పాల్గొని జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో బహుమతులు గెలుచుకోవడం జరుగుతుంది అని కొనియాడారు. ఇలాంటి పోటీ పరీక్షలు పాల్గొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న

# జోన్ 8టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ సాహితి!!

అదనపు అంతస్తులే ప్రధాన జయం

లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

జోన్ 8 లో అనధికార నిర్మాణాలు కుప్పలతప్పలగా కనిపిస్తున్న స్పందించని పై అధికారులు

**విశాఖపట్నం,మార్చి 20(ప్రజాక్షేత్రం):**ఇప్పటికైనా అవినీతి ప్లానింగ్ సెక్రటరీ పై ఎంక్వయిరీ ఏసి తగు చర్యలు తీసుకుంటారని స్థానిక కోరుకుంటున్నాను.భవన నిర్మాణదారులతో కుమ్మక్కైన టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ సాహితి ! జి ప్లస్ టు ప్లాన్ తో అదనపు అంతస్తు నిర్మాణం ఇటువంటి అనుమతులు లేని భవన నిర్మాణం కి తమ వంతు సహాయ సహకారం అందిస్తున్న జోన్ 8 టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ సాహితి !జీవీయంసి 89వ వార్డు భగత్ సింగ్ నగర్ సమీపంలో జీ ప్లస్ టు అనుమతులు తీసుకొని అదనపు అంతస్తు నిర్మాణం. లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం చేస్తున్న జీవీఎంసీ అధికారులు.!

**అవినీతి మత్తులో జోన్ 8టౌన్ ప్లానింగ్ ?**

విశాఖ మహా నగరం జీవీఎంసీలో అక్రమాలకు కొదవలేదు,అనుమతులు లేని నిర్మాణాలు జరుగుతున్న అవినీతికి అలవాటుపడ్డ అధికారలు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు అందుతున్నా అవి చెత్త బుట్టలో పడుతున్నాయి తప్ప చర్యలు శూన్యం.అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వాటిపై చర్యలు తీసుకోవలసిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదంటే ఎంత మొత్తంలో ముడుపులు అందాయో అంటూ స్థానిక ప్రజలు చెవులు కొరుకుంటున్నారు. అసలు జీవీఎంసీలో అధికారులు ఉన్నారా? అనే ప్రశ్న తలెత్తుతుంది. అత్యంత విలాస ప్రాతం అయిన గోపాలపట్నం కొత్తపాలెం భగత్ సింగ్ నగర్ సమీపం లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నా జీవీయంసి ప్లానింగ్ అధికారులకు కనబడలేదు అంటే దీనివెనకాల అవినీతి మత్తులో నిద్ర పోతున్న జోన్ 8అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలకు తావిస్తున్న మనకెందుకులే మనకు అందాల్సిన ముడుపులు అందాయి కదా అని!కళ్లు ఉండి కబోదులుగా చూస్తూ అక్రమ నిర్మాణాలకు తమవంతు సహాయం అందిస్తూ అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటున్నారు.అయ్యా జీవీఎంసీ కమిషనర్ గారు అసలు జీవీఎంసీ లో నిఘా వర్గాలు ఉన్నాయా?ఉంటే ఎక్కడ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అవినీతి అంచుల్లో కొట్టిమిట్టాడుతున్న జోన్ 8టౌన్ ప్లానింగ్ మీద మీ దృష్టి పెట్టరా! ఇక్కడ జరుగుతున్న అవినీతి పై చర్యలు



ఉండవా? అని స్థానికులు మండిపడుతున్నారు. ఇకనైనా ఈ అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. చూద్దాం ఇకనైనా ఈ అక్రమ కట్టడం సక్రమంగానే ఉంది అంటారో?లేదా అక్రమమే అని చర్యలు ఉంటాయో వేచి చూడాలి.

## ఈటెల రాజేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి బిజెపి నాయకులు



**శంకర్ పల్లి మార్చి 20(ప్రజాక్షేత్రం):**మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మ దినం సందర్భంగా గురువారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో శంకర్ పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు నగరంలోని ఆయన నివాసానికి వెళ్లి, పుష్పగుచ్చమిచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, జిల్లా దిశా అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, ప్రతాపరెడ్డి, గాజులగూడం నర్సింలు, గాలయ్య, శ్రీకాంత్, హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## పొద్దుటూరు గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**గ్రామాభివృద్ధికి ఆలయ నిర్మాణం కీలకం గ్రామ పెద్దలు**




**శంకర్ పల్లి మార్చి 20(ప్రజాక్షేత్రం):** పొద్దుటూరు గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గురువారం నాడు భూమి పూజ ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆలయ నిర్మాణానికి తమ మద్దతును తెలియజేశారు. పోచమ్మ తల్లి గ్రామస్థులకు రక్షక దేవతగా, సంక్షోభ సమయాల్లో ఆశ్రయ స్థావరంగా భావించబడుతుంది. ఆలయ నిర్మాణం పూర్తయితే, భక్తులకు మరిన్ని సౌకర్యాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ, "పోచమ్మ తల్లి ఆలయం మా గ్రామానికి ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినది. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా సహకరిస్తే, ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయగలం. ప్రతి ఒక్కరూ ఈ దైవిక కృత్యంలో తమ వంతు సహాయం అందించాలని కోరుతున్నాను" అని అన్నారు. అలాగే శంకర్ పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,"పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం గ్రామ ప్రజల ఏకతా భావాన్ని ప్రదర్శించే గొప్ప అవకాశంగా మారింది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. ఈ ఆలయం పూర్తయిన తర్వాత గ్రామానికి మరింత శోభ పెరుగుతుందని ఆశిస్తున్నాను" అని అన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం గ్రామస్థుల సహకారం చాలా అవసరం. ఆలయం పూర్తయిన తర్వాత ప్రతి సంవత్సరం వైభవంగా జాతర నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల మద్దతు ఎంతగానో అవసరం" అని తెలియజేశారు. ఈ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు హర్షిస్తూ, ఆలయ నిర్మాణంలో తమ వంతు సహాయాన్ని అందిస్తామని తెలియజేశారు. భవిష్యత్తులో ఆలయం చుట్టూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, పొద్దుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ పల్లి మండలం ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి, పొద్దుటూరు మాజీ ఉప సర్పంచ్ సురకంటి మల్లారెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ బండ నర్సింహ, పెద్దలు ప్రొద్దుటూరు గ్రామ మాజీ కో ఆప్షన్ నెంబర్ కవేలి జంగారెడ్డి, కె విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కవేలి రాంరెడ్డి, చాకలి రాములు, పులకండ్ల అజేందర్ రెడ్డి, పెద్దలు మేకల గోపాల్ రెడ్డి, సురకంటి మల్లారెడ్డి, పులకండ్ల రఘుపతి రెడ్డి, పట్నం మోహన్ రెడ్డి, పులకండ్ల గోపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కవేలి గోవర్ధన్ రెడ్డి, పి రాజిరెడ్డి, చాకలి వెంకటేశ్,ఏనుగు సంజీవరెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పల్లికొండ పాఠశాలకు డెస్క్ బెంచీలు వితరణ చేసిన 200405 పూర్వ విద్యార్థులు



**భీంగల్,మార్చి 20(ప్రజాక్షేత్రం):**భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ గ్రామంలో నూతనంగా పదో తరగతి పరీక్ష సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది.అదే గ్రామానికి చెందిన 2004 05 పూర్వ విద్యార్థులు గల్ఫ్ దేశంలో ఉంటారు. పల్లికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొనకంటి రాజేష్ 2004 05 పూర్వ విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా మీరు చదువుకున్న పాఠశాలలో నూతనంగా పదో తరగతి సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది.మీ వంతుగా సహాయం చేయాలని కోరగా వెంటనే గల్ఫ్ లో ఉన్న పూర్వ విద్యార్థులు స్పందించి తాము చదువుకున్న స్కూలుకు సహాయం చేయాలన్న సంకల్పంతో ఏడుగురు కలిసి 10 డిస్క్ బెంచీలు వితరణ చేయడం జరిగిందని దొనకంటి రాజేష్ తెలిపారు.గ్రామస్తులు పాఠశాలకు డెస్క్ బెంచీలు వితరణ చేసిన పూర్వ విద్యార్థులు చిలువేరి శ్రీకాంత్,గంగం కిషన్,వోడ్యాల బాలకిషన్,గంధం,కిషన్, పెద్దోళ్ల వినోద్,దామా ఉషన్న, మంతెన దిలీప్ కుమార్ లతోపాటు రాజేష్‌ను అభినందించారు.

## నూతనంగా నిర్మించిన గ్రంథాలయ పనులను పరిశీలించిన జిల్లా చైర్మన్



**భీంగల్,మార్చి 20(ప్రజాక్షేత్రం):**నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి గురువారం జిల్లాలోని భీంగల్లో నూతనంగా రూ.28 లక్షలతో నిర్మించిన శాఖా గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు. గ్రంథాలయంలో నిర్వహించే విభాగాల గదులను పరిశీలించి,భవనం గ్రంథాలయ నిర్వహణకు అనుకూలంగా నిర్మించినందుకు సంతృప్తిని వ్యక్తపరిచారు. త్వరలో వచ్చేనెల మంచి రోజు చూసి నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించి చదువరులకు నూతన భవనం ఉపయోగంలోకి తీసుకురావాడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నారు.అలాగే శాఖ గ్రంథాలయాన్ని తనిఖీ చేసి లైబ్రరీకి వచ్చే పాఠకుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠకుల అవసరం మేరకు బుక్స్ కావాలంటే నా దృష్టికి తీసుకురావాలని జిల్లా గ్రంథాలయం చైర్మన్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, మాజీ వార్డ్ మెంబర్ తోట సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత బెట్టింగ్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి:ఎస్సై యుగంధర్

**వలిగొండ,మార్చి 20(ప్రజాక్షేత్రం):**భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్ రాజ్ గురు, సుకుదేవ్ ల 94వ వర్ధంతి గోడ పత్రికను గురువారం రోజున వలిగొండ ఎస్సై యుగంధర్ ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ యువత బెట్టింగులకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి అన్నారు. యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పొడగొట్టడం కాకుండా,విలువైన ప్రాణాలను పోగొట్టుకొని కుటుంబులకు శోకాన్ని మిగిలుస్తున్నారు అన్నారు.మహనీయుల ఆలోచన విధానంతో ఆదర్శం తీసుకొని సమాజానికి సేవా అదృకృతం వైపు నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్ ,బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి ,ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఇతరులు పాల్గొన్నారు.




## మానసిక దివ్యాంగుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు

**వలిగొండ,మార్చి 20(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మామిడి జితేందర్ రెడ్డి,తన తల్లితండ్రులు మామిడి వెంకటరెడ్డి కవితలతో గురువారం నాడు,మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో గల సాధన మానసిక దివ్యాంగుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా మానసిక దివ్యాంగుల సంస్టకు పండ్లు, కూరగాయలు,బియ్యం,కిరాణ యుసామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మీనాక్షి పార లీగల్ వాలంటరీ యాదయ్య , బత్తిని గణేష్ ,మానసిక దివ్యాంగులు ఇతరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ సిబ్బందికి కంటి అద్దాలు వాటర్ బాటిల్స్ అందజేసిన జిల్లా పోలీసు కమిషనర్

**నిజామాబాద్,మార్చి 20(ప్రజాక్షేత్రం):**జిల్లాలో ట్రాఫిక్ సిబ్బందికి ప్రతి రోజు మండుటెండలో ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తూనారన్నా ఉద్దేశ్యంతో వారి కంటికి చల్లదనము ఇచ్చే కంటి అద్దాలను అలాగే కూలింగ్ స్టోరేజీ వాటర్ బాటిల్స్ లను నిజామాబాద్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారి సౌజన్యంతో పోలీస్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అతినీలోహిత కిరణాల వలన జబ్బు లువచ్చి అనారోగ్యానికి గురి అవుతున్న సందర్భంగా ఇట్టి కంటి అద్దాలను సిబ్బంది ప్రతీ ఒక్కరు తప్పక దరించి చక్కగ సద్వినియోగం పరుచుకోగలరని,వీటి వలన దుమ్ము, దుల్లి కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని,మరియు సిబ్బంది ఎప్పటికప్పుడు మంచినీటి బాటిల్స్ ఉపయో గించుకోవాలని, సిబ్బంది ప్రతీఒక్కరు ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని,ఇంకా ఎలాంటి అవసరాలు అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యాక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి శ్రీ నారాయణ,సిఐ ప్రసాద్, రవీంద్ర ఫార్మసి అధ్యక్షులు మధు సుధన్,శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సుధాకర్,సంతోష్,ట్రేజరర్ సాయిలు, మల్లేష్ మరియు ట్రాఫిక్ ఎస్సై లు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
21.03.2025
శుక్రవారం | హైదరాబాద్

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం :మునుగోడు కాంగ్రెస్ నాయకులు

**మాదిగ ఉపకులాల చిరకాల డిమాండ్ ను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి దామోదర్ రాజనర్సింహ,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు**



**మునుగోడు,మార్చి 20(ప్రజాక్షేత్రం):**దశబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అన్నారు.గురువారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణనను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి కి,మంత్రి దామోదర రాజనర్సింహ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు.మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు మాట్లాడుతూ మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి.. సామా జిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే తెలంగాణ ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరించారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,అందుకు తగినట్లుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటూ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి. తోటి నారాయణ సర్పంచులు మిర్యాల వెంకన్న. జాల వెంకన్న. మాధగోని రాజేష్ గౌడ్. పందుల భాస్కర్ . జిట్టగోని యాదయ్య. పాల్వాయి జితేందర్. చెరుకు వెంకన్న..ఆరెళ్ళ సైదులు. వనం యాదయ్య. కుంభం చెన్నారెడ్డి. మేకలమల్లయ్య. అప్పారావు. యాదయ్య.పండ్ల బండి సైదులు.బుచ్చపోతుల నరసింహ. పోగుల ప్రకాష్.బుచ్చపోతుల శ్రీను. జనిగల ముత్యాలు. యాదగిరి. కృష్ణ. రామ్ రెడ్డి.రవి. చంద్రయ్య. కృష్ణ. వెంకటయ్య.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి:జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి

**చండూరు, మార్చి20(ప్రజాక్షేత్రం):**విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి తమ సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందని,మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు.గురువారం నాడు నల్లగొండలోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆశీర్వాద పూజా కార్యక్రమం"లో పాల్గొని మహాశివునికి అభిషేకాలు చేసి, పూజలు నిర్వహించారు. అనంతరం విద్యాసంస్థల వ్యవహర్తలకు,విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిఇఓ బొల్లారం భిక్షపతి మాట్లాడుతూ పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావుడదని,ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.పదో తరగతి ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు 40 నిమిషాల ముందే చేరుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాలలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని,ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు, సదుపాయాలను అధికారులు పూర్తి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి జి.వి. రావు,కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు యానాల ప్రభాకర్ రెడ్డి, గంట్ల అనంతరెడ్డి, ట్రస్మా దేవరకొండ డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, నల్లగొండ టౌన్ అధ్యక్షులు అజీజ్, శిరంశెట్టి శ్రీధర్ బాబు, చింతపల్లి మండల అధ్యక్షులు మట్ట అంజయ్య గౌడ్, శంబులింగారెడ్డి, పాముల అశోక్, తిరుమల్ రెడ్డి, హాలియా శ్రీనివాస్, పొట్లపల్లి గిరిధర్ గౌడ్, శాంతినికేతన్ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రవీందర్, కన్నయ్య, నరసింహ, లెంకల లక్ష్మి, అశోక్, లింగస్వామి,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర రక్షణ శాఖలో ఆడిటర్ గా సంస్థాన్ యువత

**సంస్థాన్ నారాయణపూర్, మార్చి 20 (ప్రజా క్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఏలే నర్సింహా పారిజాత ల కుమారుడు ఏలే సుభాష్ చంద్ర బోస్ చదువులలో ప్రతిభ కనబరుస్తూ ఇప్పటికే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు పురావస్తు శాఖలో,రైల్వే శాఖలో,పోస్టల్ అసిస్టెంట్ ,మరియు గ్రూప్ 4 సాధించిన మున్సిపల్ శాఖలో సాధించినప్పటికీ మొక్కవోని ధైర్యముతో మొన్న జరిగిన ఎస్ ఎస్ సీ సీ జి ఎల్ లో మంచి ర్యాంక్ సాధించి కేంద్ర రక్షణ శాఖలో ఆడిటర్ ఉద్యోగమూ సాధించాడు. నిరుపేద



చేనేత కుటుంబములో జన్మించిన ఏలే సుభాష్ చంద్ర బోస్ ను పలువురు అభినందించారు.

## ఎమ్మార్పీఎస్ మడికట్టు గ్రామం లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు జగన్, గణేష్ .**

**చేవెళ్ల,మార్చి 20(ప్రజాక్షేత్రం):**ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు న్యాలట గణేష్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం లోని మడికట్టు గ్రామం లో అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షిరాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు న్యాలట సిధార్థ న్యాలట ప్రకాష్ మాదిగ, పాల్గొని, వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల సూర్యుడు,ప్రజా నాయకుడు,మాదిగల ఆత్మగౌరవం సబ్బండ కులాల ఆరాధ్యదైవం పద్మశ్రీ మందకృష్ణమాదిగ మూడు దశాబ్దాల అలుపెరుగని పోరాట ఫలితమే, ఈ ఎస్సి రిజర్వేషన్ బిల్లు అన్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడే,వ్యవహరించే అనివార్య పరిస్థితులను తన అలుపెరుగని పోరాటం ద్వారా కల్పించి, తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిల్లు పెట్టేలాగా చేసి నేడు విజయవంతంగా బిల్లును సాకారం చేసుకోగలిగాం. ఈ వర్గీకరణ బిల్లు ఆమోదం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ విద్యావంతులకు ఎంతో మానసిక ధైర్యం కొండంత ఆశ జీవితాల పైన కలిగింది,





నేడు తెలంగాణ రాష్ట్రంలోని విద్యావంతులు అంతా కూడా మందకృష్ణ మాదిగ జీవితకాలం రుణపడి ఉండాల్సినటువంటి పరిస్థితులు. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ చేసిన సామాజిక పోరాటాలకు అన్ని రకాలుగా సహకరించిన సబ్బండ కులాల ప్రజాస్వామ్య వాదులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో న్యాలట నాగేష్, యన్, గోవర్ధన్, న్యాలట అశోక్ డి, నాగేష్, గన్నారం జశ్వంత్, న్యాలట ప్రకాష్, డి,హరీష్, డి శేఖర్, ఎన్ కృష్ణ కుమార్, ఎన్ శ్రీధర్, ఎన్ శంకరయ్య, డి,మొగులే,డి. యాదయ్య, వెంకటయ్య,గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సైన్స్ టెంపర్ ను పెంపొందించుకోవాలి...

**నర్సంపేట,మార్చి20(ప్రజాక్షేత్రం):**తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ సైనిక్ పాఠశాల,అశోక్ నగర్ లో తెలంగాణ అకాడమిక్స్ ఆఫ్ సైన్సెస్ టి ఎ ఎస్ ఆధ్వర్యంలో భారతీయ యువతను శాస్త్ర పరిశోధనలో అగ్రకు హామీగా తీర్చిదిద్ది తద్వారా వికసిత భారత్కు తోడ్పాటు అనే అంశంపై ఒకరోజు శిక్షణ శిబిరం సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ యువతకు చైతన్య పరిచి శాస్త్రీయ దృక్పథం వైపు అడుగులు వేసే విధంగా నిర్వహించే సెమినార్ మా పాఠశాలలో కండక్ట్ చేయడం చాలా ఆనందదాయకమని, ఇది మా పాఠశాల విద్యార్థులు చేసుకున్నటువంటి అదృష్టమని, నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మయ్య సెమినార్ వినే భాగ్యం మా విద్యార్థులకు కలిగినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా టాస్క్ కోఆర్డినేటర్ జి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దశ నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నలకు సమాధానాలు వెతికే దశలో పరిశోధనలు గావించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనేది పాత నానుడి నేడు చైతన్యం పొందిన విద్యార్థులే రేపటి అసలు సిసలైన పౌరులు అన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**చండూరు,మార్చి 20(ప్రజాక్షేత్రం):**అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి, ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కోసం కృషి చేసిన ప్రజా ప్రతినిధులు , ప్రత్యేకంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చండూరు మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, చండూరు మండల మాజీ సర్పంచ్ చండూరు మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి గిరిబాబు, చండూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మంచుకొండ సంజయ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చండూరు మండల అధ్యక్షుడు కురుపాటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ డిపార్ట్మెంట్ చండూరు పట్టణ అధ్యక్షుడు ఇరిగి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరిగి వెంకటేశం ,మాస కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరిగి మల్లేష్, గంటకంపు అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరిగి చరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుషిపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య, ఇరిగి ప్రశాంత్,



తదితరులు పాల్గొన్నారు...అదేవిధంగా వారికి కృతజ్ఞతలు మాదిగ, మాదిగ ఉప కులాల 30 ఏళ్ల చిరకాల ఆకాంక్ష ఏస్సీ వర్గీకరణ పోరాటానికి బాసట గా నిలిచి ,భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా, పార్లమెంటరీ పార్టీ ప్రతీపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆలోచనలకు మేరకు ఎస్సీ కులాల్లో అన్ని వర్గాలకి విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు సమాన పంపిణీ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ,ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, మాదిగల పెద్దన్న సిఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి మాదిగ విద్యార్థులు, మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని తెలిపారు.

## కమిషనర్ ను కలిసిన ప్రొబేషనరీ పోలీసులు

**నిజామాబాద్,మార్చి 20(ప్రజాక్షేత్రం):**జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ ను గురువారం ప్రొబేషనరీ ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నిజామాబాద్ జిల్లాలోని ఎనిమిది పోలీస్ స్టేషన్ లో ప్రొబేషనరీ అధికారులుగా కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో సుస్మిత, జిల్లా నాలుగో టౌన్,సుహాసిని నందిపేట్,కళ్యాణి బోధన్ టౌన్,రమ బోధన్ రూరల్, రాజేశ్వర్ వన్ టౌన్,కిరణ్ పాల్ ఆర్మూర్,శైలేందర్ భింగల్,శ్రీనివాస్ ఆరో టౌన్,లు ఉన్నారు.




## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

- విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి.
- మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు.

**నాంపల్లి,మార్చి 20(ప్రజాక్షేత్రం):**గురువారం నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలోని మోడల్ స్కూల్, మరియు కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్ లు,మరియు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఉన్నత చదువులు చదివి, పాఠశాల,గురువులకు, తల్లిదండ్రులకు,పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావాలంటే కేవలం




విద్యా ద్వారానే సాధ్యం అవుతుందని, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. నాంపల్లి మండలం విద్యలో వెనకబడిన ప్రాంతమని విద్యార్థులు కష్టపడి చదివి మండలంని చదువులో అగ్రస్థాయిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు,మహిళా టీచర్లు,సంఘం నాయకులు ధనంజీ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి:ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్

**చౌటుప్పల్,మార్చి 20(ప్రజాక్షేత్రం):**ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి చౌటుప్పల పట్టణ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాస పథకంలో నిరుద్యోగులు ఆర్థికంగా నిలుదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5,000 మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకుసుమారు 6000 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 6080% వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరుపితమైందన్నారు.రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తికరమైన యువత ఆధార్ కార్డు,క్యాస్ట్ ఇన్కం సర్టిఫికెట్లు జతచేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.



## నాంపల్లి నుండి శంకర కంటి హాస్పిటల్ చికిత్స కొరకు ఆరవ బస్సు

**నాంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి**


**నాంపల్లి,మార్చి20(ప్రజాక్షేత్రం):**నాంపల్లి మండలంలో కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర హాస్పిటల్ కు కంటి శస్త్ర చికిత్స కొరకు ఆరో బస్సు బయలుదేరడం జరిగింది.... మన మునుగోడు ముద్దుబిడ్డ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద కొన్ని వందల మందికి కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య గారు కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల యూత్ అధ్యక్షులు నేతల్ల కొండలు యాదవ్... మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు గదేపాక నాగరాజు.. కమిషెట్టి నాగరాజు జంపాల సైదులు పాల్గొన్నారు.



## బషీరాబాద్ లో 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపిన ఎస్సై శంకర్

- ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు
- నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు
- భద్రత కట్టుదిట్టం చేసినట్లు ఎస్ఐ శంకర్ వెల్లడి

**బషీరాబాద్,మార్చి 20 (ప్రజాక్షేత్రం):**బషీరాబాద్ మండల కేంద్రంలో నేటి నుంచి ఏప్రిల్ మూడవ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందున ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు బిఎన్ఎస్ఎస్ 163(143) సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ వెల్లడించారు. కాగా బషీరాబాద్ లోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ మరియు తెలంగాణ ఆదర్శ పాఠశాల లో ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షా కేంద్రాల ఆవరణంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఏ ప్రదేశంలో మరియు సమయంలో గుమిగూడడం లేదా చేరడం నిషేధించారు. మరియు ఎటువంటి జిరాక్స్ మెషీన్లు,మీ సేవా కేంద్రాలు పరీక్షలు ముగిసే వరకు ఓపెన్ చేయకూడదు మరియు ఎవరూ కూడా ఎలాంటి ఆయుధాలు లేదా మారణాయుధాలు వంటివాటిని తీసుకెళ్లడం లేదా ఉపయోగించడం వంటివి చేయకూడదు. పై నియమాలను ఉల్లంఘించినచో అట్టి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.




## కేటీఆర్ గారికి ఘన స్వాగతం పలికిన భారత రాష్ట్ర సమితి నాయకులు

**చౌటుప్పల్,మార్చి 20(ప్రజాక్షేత్రం):**భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారకరామారావు, సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళుతుండగ చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిగారు పి ఎ సి ఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్ మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు పెద్దింటి బుచ్చిరెడ్డి కర్నాటి వెంకటేశం బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీమాధవరెడ్డి కొత్త పర్వతాలు యాదవ్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ చిన్నం బాలరాజు కురుమ మెట్టు మహేశ్వర్ రెడ్డి గుండెబోయిన వెంకటేష్ యాదవ్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉడుగు మల్లేష్ గౌడ్ గుండెబోయిన అయోధ్య యాదవ్ సుర్వి మల్లేష్ గౌడ్ మునుకుంట్ల నరసింహ గౌడ్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఎండి హతర్ పాషా నలపరాజు రమేష్ మున్నా చెక్క రాములు చెవకొని మహేష్ జువ్వి శివ బాలగోని శ్రీనివాస్ బండ్ల శ్రీకాంత్ దోర్నాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అమిదుల్ల నగర్ లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

**రాజేంద్రనగర్,మార్చి 20 (ప్రజాక్షేత్రం ):**రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల్ హమీదుల్లా నగర్ గ్రామంలో 20 కుటుంబాలకు రెండు పడక గదుల ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.రాజేంద్రనగర్ ఆర్డిఓ,శంషాబాద్ మండల తాసిల్దార్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ప్రతి ఒక్కరికి ఇండ్లు సమకూరేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందుకు తన వంతు కృషిగా నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇల్లు అందేలా చేస్తానని తెలియజేశారు. పట్టాలు పొందిన లబ్ధిదారులందరూ సంతోషం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి నీరటి తన్వి రాజు ముదిరాజు, గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్,ఫాక్స్ చైర్మన్ దావణాకర్ గౌడ్,నార్సింగి ఏఎంసీ డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ గౌడ్,మాజీ సర్పంచులు దండు ఇస్తారి, జగన్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు కొడావత్ రవీందర్ నాయక్, పూసలపాటి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పాల్మకుల మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ గౌడ్, మహేందర్ ముదిరాజ్,కోటేష్ ఫక్రుద్దీన్,ఆనంద్ ,శ్రీశైలం, షాపూర్, జగదీష్, శ్రీశైలం,గడ్డం అశోక్ యాదవ్,లక్ష్మారెడ్డి బొక్క ఆంజనేయులు,బొద్దం అశోక్ యాదవ్,రాజేష్ నాయక్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం

**కొండాపూర్,మార్చి 20 (ప్రజాక్షేత్రం):** సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరం లో గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.అవసరం ఉన్నవారికి ఉచితంగా మందుల తో పాటుసలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు సుకీర్తన, ఏ ఆన్ ఎమ్ సుమతి సూపర్ వైజర్ దీవన, ఆశ వర్కర్స్, జిల్లా ఆసుపత్రి డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ సురేష్ బాబు, కొండాపూర్ హెల్త్ ఆఫీసర్ లక్ష్మణ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ అనుదీప్, సంపూర్ణ సురక్ష మేనేజర్, మరియు ఓ



ఆర్ డబ్ల్యూ యెస్, టి ఏ స్టాఫ్ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిని కలిసిన శంకర్‌పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు

**శంకర్ పల్లి మార్చి 20(ప్రజాక్షేత్రం ):**రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఇటీవల నియమితులైనారు. ఈ సందర్భంగా గురువారం శంకర్‌పల్లి మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య ఆయనను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చమిచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య మాట్లాడుతూ మండలంలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని జిల్లా ప్రెసిడెంట్ సూచించినట్టు పేర్కొన్నారు. కార్య



క్రమంలో సీనియర్ నాయకుడు భవాని నందు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ జ్యోతి భీమ్ భరత్**

**శంకర్‌పల్లి మార్చి 20(ప్రజాక్షేత్రం ):**కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి లక్ష్మమ్మ, సెక్రటరీ జాను, జనరల్ సెక్రెటరీ రేష్మ బేగం అన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. యువ వికాసం, మహిళా సంఘాలకు అద్దె బస్సులు, రూ. 500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు మహాలక్ష్మి ఉచిత



బస్సు లాంటి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, వైస్ ప్రెసిడెంట్ కమలమ్మ, జిల్లాలోని నియోజకవర్గాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు, మున్సిపాలిటీల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ ఉద్యమ స్ఫూర్తితోనే బిల్లు ఆమోదం

**మహబూబ్ నగర్ మార్చి 20(ప్రజాక్షేత్రం ):**మందకృష్ణ మాదిగ సుధీర్ఘ ఉద్యమ స్ఫూర్తితోనే రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తిక్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా.. గురువారం స్థానిక పాలమూరు యూనివర్సిటీ లో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో.. మందకృష్ణ



మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. 70 ఏళ్ల మాదిగల వర్గీకరణ కల సాకారమైందని, మందకృష్ణ అభినయ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ పీయూ అధ్యక్షుడు మీసాల గణేష్, పీయూ ఆంగ్ల విభాగం హెఓడి డాక్టర్.మాళవి, డా.మాధురి మోహన్, డా.వినోద్, డా.జ్ఞానేశ్వర్,డా.శైలేష్,కమలాకర్ మాదిగ, మమత, రూప, ప్రవళిక, పూజిత, లోకేశ్వరి, కనకమ్మ, మల్లెపోగు రాము, కిరణ్, శివకుమార్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ.వి కళాశాలలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ ప్రపంచ పిచ్చుకల దినోత్సవం.

**హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):**


నగరం నడిబొడ్డున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఏ.వి కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగానికి చెందిన శాఖధిపతి డా. పున్నమి పద్మ నేతత్వంలో గురువారం కళాశాలలో అంతర్జాతీయ ప్రపంచ పిచ్చుకల దినోత్సవం జరిగింది. ఆమె మాట్లాడుతూ అంతరించిపోతున్న పిచ్చుకలను సంరక్షించడం కోసం పర్యావరణ హితంగా కొబ్బరి బొండాలను ఉపయోగించి నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగింది. తాగి పడేసిన కొబ్బరి బొండాలను సేకరించి సుస్థిరాభివృద్ధిలో భాగంగా వాటినీ ఉపయోగించి నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు ఈ కొబ్బరి బొండాలు మూడు నెలల వరకు నీటి తొట్టెలు గా ఉపయోగపడతాయని కొబ్బరి బొండాల యొక్క పనితీరును శాస్త్రీయంగా పద్మ వివరించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే కళాశాలలో చదువుకునే విద్యార్థులు, విద్యార్థినిలు మూగజీవుల, పక్షుల పట్ల జీవ కారుణ్యం, జీవవైవిధ్యం , జీవజాతుల సంరక్షణ, లాంటి అహింసాయుత ఆలోచనల వైపు విద్యార్థులను మళ్లించలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ముఖ్యంగా రేడియేషన్ వల్ల పిచ్చుకలు అంతరించిపోతున్నాయి. మొబైల్ వాడకం, సెల్ ఫోన్ టవర్లను విరివిగా ఏర్పాటు చేయడం. వల్ల పిచ్చుకల సంతతి గణనీయంగా తగ్గిపోతుంది. ఇప్పుడు ప్రస్తుతం కొద్దో, గొప్పో, ఉన్న పిచ్చుకలను కూడా మనం కాపాడుకోవల్సిన బాధ్యత మనపై ఉంది. వేసవికాలం సమీపించడం వల్ల పిచ్చుకలకు తాగడానికి నీరు ఉండడం లేదు. కళాశాల ఆవరణలో దాదాపు ప్రతి చెట్టుకు కొబ్బరి బొండం తో నీటి తొట్టె ను ఏర్పాటు చేసి ఉట్టివలె వేలాడదీయడం జరిగింది. ఈ తొట్టెల్లో విద్యార్థులు ప్రతినిత్యం వంతుల వారిగా నీళ్లను పోస్తూ ఉంటారు. వేసవి తాపానికి పిచ్చుకలు, ఇతర పక్షి జాతులు తమ దాహార్తిని తీర్చుకోవడం కోసం మరియు భవిష్యత్ తరాలకు జీవ కారుణ్యాన్ని పరిచయం చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. ఆమె చివరగా స్పందిస్తూ గివ్ దెమ్ ఎ ట్వీట్ 2025, ది తీమ్ ఆఫ్ ఆన్ వరల్డ్ స్పారో అంటూ ముగించారు. అంటే దీని అర్థం ఏమిటంటే కనీసం 2025 వ సంవత్సరం లో నైన పిచ్చుకను స్వేచ్ఛగా అరవనివ్వండి అని అర్థం. ఈ కార్యక్రమం సుస్థిరా భివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ తరాలు కూడా పాటిస్తాయనే నమ్మకంతో ఇలాంటి జీవ వైవిధ్య కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్ రాజలింగం, వైస్ ప్రిన్సిపాల్ డా.పున్నమి పద్మ, వృక్షశాస్త్ర విభాగానికి




చెందిన ఆచార్యులు, శ్రీనివాస రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నగేష్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. జగన్మోహన్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న టాప్ సెలబ్రిటీలపై కేసు నమోదు

**శేరిలింగంపల్లి మార్చి 20(ప్రజాక్షేత్రం ):**బెట్టింగ్ రాయుళ్ళ దుమ్ము దులుపుతున్న తెలంగాణ పోలీసులు. గత కొద్ది కాలంగా ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ పై వరుస పోస్టులు చేస్తూ..బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇప్పటికే , ఇమ్రాన్, భయ్యా సందీప్, హర్ష సాయి పై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. అలాగే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న విష్ణు ప్రియ, యాంకర్ శ్యామల, రితూ చౌదరి లాంటి యాక్టర్స్ తో పాటు మరి కొంతమంది పై పంజాగుట్ట పోలీసులు ఇటీవల కేసులు నమోదు చేశారు. తాజాగా మియాపూర్ పోలీసులు మరో అడుగు ముందుకు వేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సినీ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ మహా, మంచు లక్ష్మీ, ప్రకాష్ రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్ లపై మియాపూర్ పోలీసులు బుధవారం రోజు కేసులు నమోదు చేశారు. వారి పై ఎఫ్ఐఆర్


5 - FIRST INFORMATION REPORT

FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Cyberabad P.S. Miyapur Year 2025 FIR No. 393/2025 Date 19-03-2025
2. Acts & Section(s): 318(4),112,r/w 49 BNS, 3,3(A),4 TSGA, 66-D ITA-2000-2008,
3. a) Occurrence of Offence: Day Sunday Date & Time From 16-03-2025 10:00:00
Date & Time To Prior To Time Period
b) Information Received at P.S.: Date & Time 19-03-2025 14:59
General Diary Reference: Entry No 15 Date & Time 19-03-2025 15:00
4. Type of Information: Written
5. Place of Occurrence:

నెంబర్ 393/2025 కింద కేసులు నమోదు కాగా సెక్షన్లు 318 (4) 112, రెడ్ విత్ 49 బీఎన్ ఎస్ 3,3(ఏ) 4, టీఎస్ జీఏ,66 డి ఐటీఏ 20002008 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# వరద కాలువ నీటిని వెంటనే విడుదల చేయాలి.

మాడుగుల పల్లి మార్చి 20(ప్రజాక్షేత్రం):మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ యొక్క ధర్నాకి ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కనేకల్, నారాయణపురం, దాచారం, మాడుగులపల్లి, సీతయ్య తండా వరకు వరద కాలువ పై ఆధారపడి రైతులు వరి వేసుకోవడం జరిగింది. కానీ ప్రభుత్వం తీరా పంట చేతికొచ్చే సమయంలో వరద కాలువ నీటిని నిలుపుదల చేసి రైతులకు తీవ్ర మనోవేదన కలిగించే విధంగా స్థానిక మంత్రి, ఎమ్మెల్యేలు ప్రభుత్వం అధికారులు ప్రవర్తిస్తున్నారు. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉన్నది దాదాపు 400 నుంచి 500 ఎకరాలు ఎండిపోయే ప్రమాదం ఉన్నదని గత వారం రోజుల నుండి నల్గొండ నియోజకవర్గంలో ఉన్న ఐదు గ్రామాలు సాగర్ నియోజకవర్గంలో ఉన్న 10 గ్రామాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు వరద కాలువ నీళ్లను ఆపడంతో తీవ్రమైన ఇబ్బందులు అవుతున్నాయని తెలపడం జరిగింది తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పందించి వరద కాలువ నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టం ఉన్న వారిని కాపాడాలని అదేవిధంగా రైతుల ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది అనంతరం స్థానిక పోలీస్ వారు జోక్యం చేసుకొని రాస్తారోకో చేస్తున్న వారిని నచ్చజెప్పి రాష్ట్ర రహోకను విరంపజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, రైతు సంఘం మండల అధ్యక్షులు దేవి రెడ్డి మల్లారెడ్డి, సీతారాం రెడ్డి, భూపతిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చారి, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# దామరగిద్దలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.

**చేవెళ్ల మార్చి 20(ప్రజాక్షేత్రం ):**చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డులో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గురువారం చేవెళ్ల మున్సిపల్ దామరగిద్ద వార్డు కార్యాలయంలో యశోద హాస్పిటల్ మలక్పేట్ వారి సౌజన్యంతో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు చంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ప్రారంభించారు. అనంతరం కమిషనర్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలి చేసుకోవాలని కమిషనర్ సూచించారు. గ్రామ అధ్యక్షులు చంద్రయ్య మాట్లాడుతూ... గ్రామంలో మొత్తం 185మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అందులో షుగర్ టెస్ట్ బిపి వివిధ రకాల టెస్టులు చేయించుకున్నారు. అనంతరం ప్రజలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ సిబ్బంది డైరెక్టర్ రాఘవేందర్, గ్రామ ఉపాధ్యక్షులు సిమోన్, సీనియర్ నాయకులు నర్సింలు వెంకటేష్ భీమయ్య మహేందర్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.




# మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్

**పటాన్ చెరు మార్చి 20(ప్రజాక్షేత్రం ):**బీసీ కులగరణ పూర్తి చేసి అసెంబ్లీ లో బిల్లును ఆమోదించడంతో గురువారం నాడు సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యావత్ తెలంగాణ బీసీ ప్రజల తరపున శాలువ కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పకడ్బందీగా కులగణన పూర్తి చేశారు. బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి,ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**మాక్లూర్,మార్చి 20 (ప్రజాక్షేత్రం ):**ఆర్మూర్ నియోజకవర్గ శాసన సభ్యులు పైడి రాకేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రం లో ని శ్రీశ్రీశ్రీ రుక్మిణి సమేత విఠలేశ్వర్,అయ్యప్ప, ఆంజనేయ స్వామి వారి దేవాలయం లో అభిషేకం, అర్చన పూజ కార్యక్రమం ను మండల బీజేపీ అధ్యక్షురాలు గంగోని మదారి మమత, బీజేపీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అనంతరం మాదాపూర్ గ్రామం లోని బీజేపీ పార్టీ కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ప్రాథమిక పాఠశాల లో పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాజ్పేయి శతజయంతిఉత్సవాలు విజయవంతం చేయాలి : బిజెపి రాష్ట్ర నాయకులు

**వలిగొండ,మార్చి 20(ప్రజాక్షేత్రం ):**స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 23 నుండి నిర్వహించనున్న వాజిపై శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని,ఒకే దేశము, ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. పేద ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలు,సక్రమంగా అందించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పుల యాదిరెడ్డి ,బోళ్ల సుదర్శన్ ,మంద నరసింహ, వెంకటేశం ,నాగరాజు పాల్గొన్నారు.




# పది పరీక్షకు సర్వం సిద్ధం

**-ఎంఈఓ వెంకటమ్మ.**

**మాడుగుల పల్లి మార్చి 20 (ప్రజాక్షేత్రం ):**మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాడుగుల పల్లి నందు పది పరీక్షకు అంతా సర్వం సిద్ధం చేసినట్టుగా ఎంఈఓ వెంకటమ్మ తెలిపారు. పరీక్ష రాసేందుకు వస్తున్న విద్యార్థులంతా సమయానికి



పరీక్ష కేంద్రానికి చేరుకొని ఇబ్బందులు లేకుండా పరీక్ష రాయాలని కోరడమైనది పరీక్ష రాస్తున్న విద్యార్థులు అందరికీ బెస్ట్ ఆఫ్ లక్ అని తెలిపారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయానికి టులెట్ బోర్డు..

**గజ్వేల్, మార్చి 20(ప్రజాక్షేత్రం ):** మాజీ సీఎం కేసీఆర్‌కు తన సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు షాకిచ్చాయి. గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బీజేపీ నాయకులు బుధవారం టులెట్ బోర్డు పెట్టారు. గజ్వేల్ ఎమ్మెల్యే అయిన మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి రాకపోవడంపై వాంటెడ్ ఎమ్మెల్యే అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిచి 15 నెలలైనా కేసీఆర్ ఒక్కసారి కూడా గజ్వేల్ వైపు చూడలేదని బీజేపీ శ్రేణులు ఈ సందర్భంగా అన్నారు. ప్రజలకు వద్దకు రాని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోపక్క, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనబడటం లేదంటూ గజ్వేల్, గౌరారం పోలీసు స్టేషన్లలో యూత్ కాంగ్రెస్ నేతలు వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. కాగా, బీజేపీ నేతల నిరసనపై గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఫైరయ్యారు. అల్లరిమూకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తాళాలు పగలుగొట్టి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశాయంటూ గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులపై ఫిర్యాదు చేశారు.



# మార్చి 21న అంతర్జాతీయ అడవి దినోత్సవం సందర్భంగా దామగుండం అడవి కన్నీటి రోదన




**చేవెళ్ల నియోజకవర్గం, మార్చ్20, (ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవిలో నేవీ రాడార్ స్టేషన్ కోసం 2010 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దీని ప్రస్తావన తీసుకువచ్చారు కానీ ప్రాజెక్టు యొక్క ప్రక్రియను బహిర్గతం చేయకుండా దీని మీద ప్రజలకు అవగాహన కల్పించకుండా కార్యచరణను లోపయుక్త గా కొనసాగించారు దామగుండం అడవిలో 2900 ఎకరాల భూమిలో 2713 ఎకరాలు ఎండోమెంట్ ల్యాండ్ 2009 సంవత్సరంలో రిజర్వు ఫారెస్ట్ గా మార్చారు కానీ నేటికీ ప్రభుత్వ వెబ్సైట్లో ఎండోమెంటు ల్యాండ్ నే గాని ఉంది. ఈ ప్రాంతంలో దామగుండం మరియు అనంతగిరి జంట అడవుల కు ( అనంతగిరి కా హవా లక్ష మరీ జోంక దవ ) మరియు ( దామగుండం పోతే యమగండం పోతది ) అనే నానుడీలకు గల కారణం ఈ అడవులలో దాదాపు 16 వేల రకాల ఔషధ గుణాలు కలిగినటువంటి వృక్షాలు మరియు మూలికలు ఉండటం చేత ఈ గాలిలో అనేక రోగాలను నయం చేసే మహత్యం గా వర్ణిస్తారు.

ఈ దామగుండం అడవిలో 500 రకాల అరుదైన వృక్షాలు ఉన్నాయి మరియు దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన వృక్షాలు కూడా ఉన్నాయి ఇలాంటి అడవిలో అసలు ఔషధ మొక్కలు లేవని ఇక్కడ 0.4% అడవి మాత్రమే ఉన్నది అని అధికారులు తప్పుడు రిపోర్టు ఇచ్చారు. రాడార్ స్టేషన్ నిర్మాణం కోసం 1. 899 చెట్లను మాత్రమే నరికి వేస్తామని ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ అండ్ మేనేజ్మెంట్ టీమ్ ఇన్చార్జి అధికారి కెప్టెన్ జీఎం రావు పేర్కొన్నారు. 2. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (PCCF) 1,93,562 చెట్లను తీసేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 3. 2017లో నే న్యాయస్థానానికి అధికారులు చెప్పిన మాట ప్రకారం ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా జరగబోయే అటవీ నష్టానికి నష్టపరిహారంగా 11,74,000 చెట్లను నాటి వాటిని నాటినప్పటి నుండి 10 సంవత్సరాలు పరిరక్షిస్తాము చెట్టు నాటిన మూడు సంవత్సరాల తర్వాత వాటి స్థితిని చూసి ప్రాజెక్టుకు అవసరమైన చెట్లను కొట్టడానికి అనుమతి తీసుకోవాలని కోర్టు ఒప్పందం ఉంది.(ఇందులో ఏది వాస్తవం గా తీసుకోవాలో అధికారులు స్పష్టం చేయాలి)కానీ 2010 నుండి ఇప్పటివరకు కనీసం చెట్లు నాటడానికి స్థలం కూడా ఎక్కడ కేటాయించలేదని చెట్ల పెంపకం ప్రారంభించలేదని సమాచారం హక్కు చట్టం ద్వారా అధికారులు తెలియజేశారు. కానీ కోర్టు ఒప్పందాన్ని ధిక్కరించి ఇప్పటికీ అడవిలో ప్రాజెక్టు అవసరాలు నిమిత్తం 125 ఫీట్లు, వెడల్పు 27 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికీ అనేక చెట్లను తొలగించారు అందులో కొన్ని రీ ప్లాంటేషన్ చేశారు అది కూడా శాస్త్రీయమైనటువంటి పద్ధతిలో చేయడం ద్వారా అవన్నీ కూడా ఎండి పోతున్నటువంటి పరిస్థితి ఉంది. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఒప్పందం ప్రకారం ఎలాంటి వృక్షహాని జరగకుండా చూస్తామని చెప్పి నిర్దాక్షిణ్యంగా ఒక ఇంజనీర్, బొటానిస్ట్, జియాలజిస్ట్, ఫారెస్ట్ ఆఫీసర్ పర్యవేక్షణలో జరగాల్సిన రీప్లానిటేషన్ ప్రక్రియను ఆశాస్త్రియ పద్ధతుల్లో జెసిబి, హిటాచి, క్రేన్ డ్రైవర్లతో చెట్లను మట్టిలో నుండి తవ్వి బండ లాంటి నేల ఉన్న స్థలంలో ఎలాంటి జాగ్రత్తలు లేకుండా నీరులేని భావి వద్ద గొంతు కోసినట్లుగా ఫిబ్రవరి మార్చి నెలల చెట్లను రీప్లాంటేషన్ చేస్తు వృక్ష స్మశానం ఏర్పాటు చేశారు. గతంలో కూడా ఎముకలు కొరికే చలికాలంలో పచ్చని అడవికి నిప్పు పెట్టి ఈ సంఘటన ప్రశ్నించిన స్థానిక ప్రజలను బెదిరించి పచ్చని దామగుండం అడవిని అగ్నిగుండంగా మార్చారు.

ఈ అడవిలో దాదాపు 20 లక్షల చెట్లతోపాటు షెడ్యూల్ 1 షెడ్యూల్ 2 షెడ్యూల్ 4 మొదలగు వన్య మృగాలైన చిరుతలు, ఎలుగుబంటి, తోడేళ్లు,నక్కలు, కొండ గొర్రెలు, జింకలు, దుప్పులు, కుందేళ్లు, అడవి పిల్లులు, ముంగిసలు వంటి అనేక జంతువు జీవరాసులు అనేక రకాల పక్ష జాతులు జాతీయ పక్షి నెమళ్లు ఈ అడవిలో ఉన్నాయి ఈ జంతు జీవరాసులను ఏం చేస్తారు ఎక్కడికి పంపిస్తారు అనే దానిమీద స్పష్టత లేదు. దీనితోపాటు దామగుండం మరియు అనంతగిరి జంట అడవుల నుండి ఈసీ, మూసి, కాగ్న, నదుల ఉద్భవ స్థానానికి రక్షణ అవసరం లేదా గంగా నదికి 150 కిలోమీటర్ల దూరంలో ఎట్లాంటి పరిశ్రమలు నిర్మాణాలు చేపట్టకూడదని సెన్సిటివ్ జోన్ గా ఆంక్షలు ఉన్నాయి వాటిని ఈ మూడు నదుల జన్మస్థానమైన దామగుండం మరియు అనంతగిరి కి ఎందుకు అమలు చేయరు హైదరాబాదులో మూసి ప్రక్షాళన కోసం వేల కోట్లు ఖర్చు చేసి పేదల నివాసాలను నిర్దాక్షిణ్యంగా కూలుస్తూ భవిష్యత్తు తరాలకు ప్రకృతి సహజత్వాన్ని అందించాలని చెప్తున్నారు. మరి అదే సహజమైన ప్రకృతిని అడవిని భవిష్యత్తు తరాలకు ఇవ్వాల్సిన బాధ్యత ఎందుకు మర్చిపోతున్నారు. ఈ దామగుండం పరివాహక ప్రాంత తాండాల ప్రజలు అడవి పై ఆధారపడి పశుపోషణ అటవీ ఉత్పత్తులతో జీవనం కొనసాగిస్తున్నారు వారి ఉపాధి జీవన విధానం ప్రశ్నార్థకం గా మారబోతుంది.

1. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972
2. ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ 1927
3. ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986
4. పిసా ఆక్ట్ 1996
5. అటవీ హక్కుల చట్టం 2006
6. బయోలాజికల్ డైవర్సిటీ ఆక్ట్ 2002
7. తెలంగాణ రూల్స్ 2015

రాజ్యాంగానికి విరుద్ధంగా చట్టాలను విస్మరిస్తూ తప్పుడు పద్ధతులలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఎండోమెంట్ డిపార్ట్మెంట్, ఇరిగేషన్డిపార్ట్మెంట్, ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్,, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ట్రైబల్ డిపార్ట్మెంట్, ఇలా అన్ని శాఖలు తప్పుడు నివేదికలు చూపిస్తూ అనుమతులు ఇవ్వడం జరిగింది.

1973లో ఉత్తరప్రదేశ్లో ప్రభుత్వం 300 చెట్లను నరకడానికి అనుమతిస్తే చెట్లతో పాటు మమ్మల్ని కూడా నరకమని గిరిజన మహిళలు పోరాడిన చిప్కో ఉద్యమ స్ఫూర్తి గల దేశంలో మనం ఉన్నాం మరి 2900 ఎకరాల గల అనేక ఔషధ మొక్కలు కలిగినటువంటి అడవి విధ్వంసం ఆపలేమా? నీళ్లు నిధులు నియామకాల కోసం 1200 మంది అమరవీరుల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో సహజ సిద్ధమైన అడవి సంపదకు నదుల ప్రాముఖ్యతకు ప్రాధాన్యత లేదా.

దామగుండంలో 2713 ఎకరాల భూమిలో అతి పెద్ద భూస్వామి గల రామలింగేశ్వరుల ఆలయం ఉంది ఈ గుడికి వచ్చి గుండంలో మునిగితే అనేక రోగాలు నయం అవుతాయని భక్తుల విశ్వాసం ఈ గుడికి శ్రావణమాసం, కార్తీక మాసం మరియు శివరాత్రికి వేలాదిమంది భక్తులు రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండి వస్తుంటారు వారి మనోభావాలకు విరుద్ధంగా ప్రాజెక్టు రిపోర్ట్ లో నిర్ణయాలు ఉన్నాయి. దేశంలో అయోధ్య రామ మందిరంతో రాద్ధాంతం చేసిన మతోన్మాద బీజేపీ నేడు దామగుండం రామలింగేశ్వరుడిని విస్మరిస్తోంది రాముడి మీద ఉన్న భక్తి రామలింగేశ్వరుడు మీద లేదు కారణం మత రాజకీయాలు మాత్రమే అయోధ్యలో ఓట్లు వేసే ప్రజలు ఉన్నారు దామగుండం అడవిలో వృక్షాలు, జంతు జీవరాసులు ఉన్నాయి వీటికి ఓట్లు లేవు వారికి కావాల్సింది మత రాజకీయాలు కానీ ప్రజల మనోభావాలు మరియు వారి యొక్క మెరుగైన ఆరోగ్యం జీవన విధానం కాదు.

దామగుండంలో నిర్మించే రాడారు స్టేషన్ తో నౌకలు జలంతర్గానీలకు సిగ్నల్స్ కేంద్రంగా ఉంటది అని చెప్తున్నారు రాడార్ కేంద్రం దేశభద్రత రిత్యా అవసరమే కానీ ప్రజల ఆరోగ్యానికి పర్యావరణానికి నష్టం కలిగించకుండా వేరే చోటుకు మార్చమని కోరుతున్నాము రాడార్ కేంద్రం కోసం దేశంలో నిరుపయోగమైన ప్రజా వాసాలకు దూరమైన ప్రాంతాన్ని నిరుపయోగమైనటువంటి ప్రాంతాన్నికి ఈ బదిలీ చేయాలని కోరుతున్నాము. ఉదాహరణకు కేజీఎఫ్ కర్ణాటక రాష్ట్రంలో గల నిరుపయోగమైనటువంటి స్థానం ఎందుకంటే రాడార్ కేంద్రాలు అన్ని కూడా దీవులు ఎడారి ప్రాంతాలు ప్రజావాసాలకు దూరంగా ఉండాలని ఉంది. పాలకులు చెబుతున్నట్లుగా ఇది వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ ) కేంద్రం అంటున్నారు మరి వీఎల్ఎఫ్ వేవ్ లెంత్ తరంగాల పనితీరు 10 నుండి 100 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది అలాంటప్పుడు దామగుండం నుండి ఎటు చూసినా వంద కిలోమీటర్ల దూరంలో ఎటువంటి సముద్ర తీర ప్రాంతం లేదు అంటే ఇది కోర్టు డాక్యుమెంట్లో అధికారులు చెప్పిన విధంగా ఈ ఎల్ ఎఫ్ (ఎక్స్ట్రీమ్లీ లో ఫ్రీక్వెన్సీ) రాడార్ స్టేషన్ ఈఎల్ఎఫ్ తరంగాల వేవ్ లెంత్ లక్ష కిలో మీటర్ల దూరం దీని తరంగాలు పనిచే స్తాయి కాబట్టి వేల కిలోమీటర్ల దూరంలో సముద్రం మధ్యలో ఎక్కడో ఉన్నటువంటి నౌకలకు జల అంతర్గామీలకు సిగ్నల్స్ ఇవ్వడం కుదురుతుంది. ఈ తరంగాలను వాడిన దేశాలు వీటివల్ల వచ్చిన దుష్ప్రభావాల వల్ల వీటిని బ్యాన్ చేశారు రెండు అగ్ర రాజ్యాలైన అమెరికా మరియు చైనా వీటివల్ల వచ్చిన నష్టాన్ని చవి చూసి ఆ దేశాలలో వీటిని పూర్తిగా నిర్మూలించారు కారణం ఈ తరంగాల వల్ల వచ్చే శబ్దం, భూమి కాలుష్యం, వాయు కాలుష్యం మరియు క్యాన్సర్ మరియు ఇతర అనారోగ్యం సమస్యలు వచ్చాయని నిర్ధారించారు. ఇలాంటి రాడార్ స్టేషన్ ను ప్రజల ఆరోగ్యం రిత్య ప్రజా ఆవాసాలకు దూరంగా పెట్టమని కోరుతున్నాము. ప్రాజెక్టు రిపోర్టులో 1400 ఎకరాలు యాంటీనా పార్కు నిర్మాణం ఉంది ఈ నిర్మాణానికి గుట్టలు లోయలుగా ఉన్న అడవిని సమాంతరంగా చెయ్యాలి దాని 1400 ఎకరాల అడవి పూర్తిగా నరికి వేయాల్సి వస్తుంది ఈ 1400 ఎకరాలలో 6 నుండి 10 ఫీట్ల లోతులో 270 కిలోమీటర్లు మాగ్నెట్ కేబుల్ పరిచి దానిమీద 49 ఫీట్ల ఎత్తులో బోల్స్ స్తంభాలు దానిమీద సిమెంట్ కాంక్రీట్ బెడ్ స్తంభాలు వేస్తారు గుట్టల మీద వైరింగ్ చేయడం కుదరదు కాబట్టి పూర్తిగా నేలమట్టం చేసి అడవిని తొలగిస్తారు. 1090 ఎకరాల టెక్నికల్ ఏరియా మొత్తం స్తంభాలు వైర్లు ఉండటంతో చెట్లు తొలగిస్తారు 310 క్వార్టర్స్ మరియు బిల్డింగులు నిర్మాణాలు చేయాలంటే చెట్లు తీయాల్సిందే అంటే దాదాపు మొత్తం అడవి పోతుంది. కానీ అధికారులు అడవి పోదు అని చెప్పేది అవాస్తవమైనదని అర్థమవుతుంది ఈ రాడార్ కేంద్రంలో పనిచేసే సిబ్బందికి రేడియేషన్ ఎఫెక్ట్ కాకుండా 100 ఎకరాలు హజార్డ్ జోన్ గా కేటాయించడం జరిగింది మరి రాడార్ స్టేషన్ కు బయటి ఉన్న ప్రజల పరిస్థితి ఏమిటి

ఒక సెల్ టవర్ వాడుతున్నప్పుడు 25 కిలోమీటర్లు సిగ్నల్స్ ఇస్తుంది దానికి 300 మీటర్ల దూరంలో గుడి, బడి, ప్రజావాసాలకు దూరంగా ఉండాలని నిబంధన ఉన్నప్పుడు ఈ ఎల్ ఎఫ్ లక్ష కిలోమీటర్ల దూరం సిగ్నల్స్ ఇస్తుంది మరి రాడార్ కేంద్రం నుండి గుడి, బడి, ప్రజావాసాలకు 1000 కిలోమీటర్లు దూరంలో ఉండాలి. అలాంటప్పుడు కనీసం రెండు లేదా మూడు వందల కిలోమీటర్ల దూరంలో ప్రజలకు రాడార్ స్టేషన్ కు మధ్య దూరం ఉండాల్సిన అవసరం లేదా ఈ తరంగాలు తయారవుతున్నప్పుడు 10 మెగా వాట్ల విద్యుత్ వాడతారు వేడి పెరుగుతుంది భూమి కలుషితం, గాలి కలుషితం, నీరు కలుషితం అవుతుంది.



ఈఎల్ఎఫ్ మీద అధ్యయనానికి ఈ తరంగాల దుష్ప్రభావాలకు 2024లో ఇద్దరు సైంటిస్టులకు అమెరికా ప్రభుత్వం ఫిజిక్స్ నోబెల్ బహుమతులు ఇచ్చింది ఇదంతా కూడా ఏది రహస్యమైన విషయం కాదు ప్రతిదీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా బహిర్గతంగానే తెలుస్తుంది అలాంటప్పుడు రాడార్ స్టేషన్ ను మరో ప్రజావాసాలకు దూరమైనటువంటి ప్రాంతానికి మార్చమని స్థానిక ప్రాంత ప్రజలుగా కోరుతున్నాము ఒక బాధ్యత కలిగిన భారత పౌరులుగా ఆర్టికల్ 51 ఏ (జీ) లోని ప్రాథమిక విధిగా అడవిని పర్యావరణ సమతుల్యతను కాపాడాలని రాడర్ స్టేషన్ ప్రజావాసాలకు దూరంగా మరోచోటఏర్పాటు చేయాలని మా న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తున్నాము

నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడాలని రాజ్యాంగ హక్కులు కాపాడాలని ఈ దేశంలో ప్రశ్నిస్తే దేశద్రోహులు వివిధ రకాలుగా రాజ్యాంగానికి విరుద్ధంగా బిజెపి విధానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ గారు ఒకవైపు న్యాయ పోరాటం చేస్తుంటే అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే మరియు ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును వ్యతిరేకించే వారిపై దేశద్రోహం కేసులు పెడతామని మాట్లాడడం విచిత్రంగా కనిపిస్తుంది. ఈ రాడర్ కేంద్రాన్ని వేరే చోటుకు తరలించమని మాట్లాడిన వాళ్లు దేశద్రోహులైతే బిజెపి పాలిత ప్రాంతాలలో ప్రధానమంత్రి రాష్ట్రంలో ముందు ఈ కేంద్రానికి స్థలం కేటాయించి దేశభక్తిని ఎందుకు చాటుకోలేదు. ప్రత్యేక తెలంగాణ నినాదంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ ఆశయాలకు విరుద్ధంగా కొనసాగుతున్న విధ్వంసాన్ని ఆపి సహజ వనరుల ను కాపాడుకోవడం కోసం నేడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బి ఆర్ ఎస్ ఎందుకు మాట్లాడట్లేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి బీజాలు పడినపట్టి నుండి రాష్ట్రంలో, దేశంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలన్నీ కూడా అడవి పట్ల ప్రకృతి పట్ల సహజ వనరుల పట్ల దొంగ ప్రేమను చూపుతున్నాయి. కేవలం ఓట్ల కోసం, కోసం మాత్రమే రాజకీయాలు చేస్తూ రాజ్యాంగానికి విరుద్ధంగా పర్యావరణానికి నష్టం చేస్తూ ప్రజల యొక్క మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని విస్మరిస్తున్నారు.

పై విషయాలను అన్నింటిని సమూలంగా పరిశీలన చేసి వాటికి సంబంధించిన అధ్యయనాలను మరోసారి స్వయంగా మీరు కూడా తెలుసుకొని దామగుండం అడవిని తెలంగాణ రాష్ట్రానికి మరియు సౌత్ ఇండియాకి డెమొక్రటిక్ గా ఎకనామికల్ గా తీవ్ర నష్టం జరగకుండా కాపాడవలసిందిగా కోరుతూ ఈ అంశం పైన చర్చించి దామగుండం అడవిలో నిర్వహిస్తున్న రాడార్ కేంద్రాన్ని ప్రజావాసాలకు దూరంగా మరో ప్రాంతానికి మార్పు చేయడం కోసం అనేక ఔషధం గుణాలు జీవ వైవిధ్యం కలిగినటువంటి ఈ అడివి కొన్ని లక్షల కోట్ల విలువ చేసేటటు వంటి ఆక్సిజన్ ను అందిస్తున్నప్పుడు మూడు వేల కోట్ల ప్రాజెక్ట్ కోసం ఇంత నష్టాన్ని చవి చూడడం సరైనది కాదు. దామగుండం అడవిని కాపాడడం కోసం న్యాయ పోరాటాన్ని చేయాలని కోరుతు.

**సేవ్ దామగుండం అసోసియేషన్ అధ్యక్షులు**
**వై గీత**
**8639450138**

## భూమి పుత్రుడు రైతు

**అన్నదాత అందరికీ అన్నం పెట్టే రైతు**
**ఎండనకా వాననకా శ్రమించే రైతన్న**
**తను శ్రమించి అందరికీ అన్నం పెట్టే రైతు**
**తను చేసే పనిని దైవంగా నమ్మె రైతు!!**
**బంగారు లాంటి పంటలు పండించే రైతన్న**
**వ్యవసాయ క్షేత్రమే తన ప్రపంచం**
**వానలో నానుతూ చలిలో వణుకుతూ నేలను దున్నే రైతు**
**హలం పట్టి అందరి కోసం శ్రమించే రైతు!!**
**రైతు త్యాగానికి ప్రతీకగా నిలుస్తాడు**
**రైతు నడుము వంచి కష్టించి**
**పాడిపంటలు పండించే రైతు**
**రైతు కష్ట ఫలితమే దేశ సౌభాగ్యం!!**
**సమాజానికి రైతే వెన్నెముక**
**జై జవాన్ జై కిసాన్**
**అన్నదాతలకు అండగా నిలుద్దాం**
**రైతన్నలను గౌరవిద్దాం**
**రైతులకు విలువనిద్దాం!!**
**ప్రపంచ కవితా**
**దినోత్సవం మార్చి 21**
**సందర్భంగా...**

**రచన :-**
**దేవులపల్లి రమేశ్,**
**నంగునూర్, సిద్దిపేట**
**జిల్లా**
**చరవాణి :**
**9963701294.**



# ఇంకా 4 రోజుల గడువు..!

**2,3 రోజుల్లో**
**ప్రతి కౌంటర్ దాఖలు వేస్తాం**

యాలాల తహసీల్దార్ ను వివరణ కోరగా డాక్యుమెంట్లన్నీ రెడీ చేస్తున్న ప్రభుత్వ తరపున న్యాయవాది ద్వారా 2,3 రోజుల్లో ప్రతికూల కౌంటర్ వేస్తాం.

**యాలాల తహసీల్దార్ అంజయ్య**

**తాండూరు మార్చి 20(ప్రజాక్షేత్రం):**భూ వివాదం విషయంలో భూ యజమాని హైకోర్టు ద్వారా ఈ నెల 24 అర్డర్ తెచ్చుకున్నా విషయం తెలిసిందే. ఇంకా 4 రోజులు మాత్రమే గడువు ఉంది. భూ యజమాని హైకోర్టు ద్వారా అర్డర్ తెచ్చి..16 రోజులు అవుతుంది. ప్రతి కౌంటర్ దాఖాలు నేటికీ ఇంకా అధికారులు దాఖాలు వేయలేకపోవడంతో అధికారులకు పట్టింపు లేదని వాదనలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... యాలాల మండలం కోకట్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 64/40లో 1 ఎకరాకు పైగా ఉన్న అసైన్డ్ భూమి ఉంది. ఈ అసైన్డ్ భూమిపై రియల్టర్ల కన్ను పడిందని ఆరోపణలు ఉన్నాయి. దీంతో భూ వివాదానికి దారితీసింది. అక్రమంగా సిమెంట్ కడ్డీలు కడుతున్నారని 1 తేదీన చేసిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. దీంతో సిమెంట్ కడ్డీలు తొలగిస్తాం 4 రోజులు గడువు ఇవ్వాలని భూ యజమాని కోరారు. 4 గడువు పూర్తి కాకముందే హైకోర్టు ద్వారా ఆర్డర్ ఈ నెల 24 తేదీ వరకు అసైన్డ్ భూమికి అధికారులు రావద్దని హైకోర్టు ద్వారా ఆర్డర్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో యాలాల తహసీల్దార్ ప్రతి కౌంటర్ దాఖాలు వేస్తామని చెప్పి నేటికీ 14 రోజులు గడుస్తోంది. ఇకపోతే హైకోర్టు ఇచ్చిన గడువు ఇంకా 4 రోజులు మాత్రమే ఉంది. ఈ 25న అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో..? భూ యజమాని వెనుక ఉన్న రియల్ వ్యాపారి మాస్టర్ ప్లాన్ ఏంటో..? మళ్లీ ఏ మలుపు తిరుగుతుందో ...? అని తాండూరులో ఉత్కంఠంగా మారింది.

**అంతా పక్కా ప్లాన్ ప్రకారమేనా..?**

అసైన్డ్ భూమిలో సిమెంట్ కడ్డీలు నిర్మిస్తున్నప్పుడు అధికారులకు తెలిసి కూడా తెలియనట్టు వ్యవహరించారని ఆరోపణలు అప్పట్లో వచ్చాయి. ఫిర్యాదు చేసిన తర్వాత కూడా అధికారులు చర్యలు తీసుకోకుండా వెనుకంజ వేసి భూ యజమాని 4 రోజు గడువు ఇవ్వడంతో అధికారుల తీరుపై పలువురు ఆరోపణలు చేశారు. 4 రోజు గడువులోపే భూ యజమాని హైకోర్టు ద్వారా స్టే ఆర్డర్ తెచ్చి ఈ నెల 24 వరకు అసైన్డ్ భూమి వద్దకు అధికారులను రాకుండా చేశారు. వెంటనే ఆ ఆర్డర్ పై ప్రతికూల కౌంటర్ దాఖలు చేస్తామని యాలాల తహసీల్దార్ అంజయ్య పేర్కొన్నారు. తహసీల్దార్ చెప్పి కూడా 14 రోజు గడుస్తున్న కూడా నేటికీ ఇంకా దాఖలు వేయకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. అధికారులు ప్రతికూల దాఖలు వేయకపోతే..?భూ యజమాని మళ్లీ కొన్ని రోజులు గడువు తీసుకునే అవకాశం ఉందని పలువురు న్యాయవాదులు చెబుతున్నారు. భూ యజమాని వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపారి,బడా రాజకీయ నాయకులు , కొందరు అధికారులు కలిసి మొదటి నుంచే అంతా పక్కా ప్లాన్ ప్రకారమే..? జరుగుతుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**కాలయాపన చేస్తున్న అధికారులు..!**

అసైన్డ్ భూమి వ్యవహారంలో మొదటి నుంచి రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక సామాన్య రైతు 4 రోజులు గడువు ఇచ్చి..3 రోజుల్లోనే హైకోర్టు ద్వారా స్టే ఆర్డర్ తెచ్చారు. ఈ నెల 24 వరకు అసైన్డ్ భూమికి రెవెన్యూ అధికారులు రావద్దని హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది. హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చి నేటికీ 16 రోజులు గడుస్తున్నా ఇంకా అధికారులు ప్రతి కౌంటర్ దాఖలు వేయకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తోంది.



# ఓయూలో కొనసాగుతున్నఉద్రిక్తత



**హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):**ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో సభలు, సమావేశాలను, ధర్నాలను నిషేధిస్తూ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఓయూలో బంద్ కు ఐక్య విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. అనేక ప్రజా ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసన కార్యక్రమాలపై ఆంక్షలు విధించడం ప్రభుత్వం నియంతృత్వ విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని రద్దు చేయాలని చేస్తున్న కుట్రలో భాగంగానే ఆంక్షలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. 100 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియాలో ఇలాంటి అప్రజాస్వామిక నిషేధాజ్ఞలు, నిర్బంధాలు అమలు కాలేదని.. వెంటనే వివాదస్పద సర్క్యులర్ను రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# మందకృష్ణ ఉద్యమ స్ఫూర్తితోనే బిల్లు ఆమోదం

**మహబూబ్ నగర్ మార్చి 20(ప్రజాక్షేత్రం):** మందకృష్ణ మాదిగ సుదీర్ఘ ఉద్యమ స్ఫూర్తితోనే రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తిక్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా.. గురువారం స్థానిక పాలమూరు యూనివర్సిటీ లో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో.. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. 70 ఏళ్ల మాదిగల వర్గీకరణ కల సాకారమైందని, మందకృష్ణ అభినయ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ పీయూ అధ్యక్షుడు మీసాల గణేష్, పీయూ ఆంగ్ల విభాగం హెఓడి డాక్టర్.మాళవి, డా.మాధురి మోహన్, డా.వినోద్, డా.జ్ఞానేశ్వర్,డా.శైలేష్,కమలాకర్ మాదిగ, మమత, రూప, ప్రవళిక, పూజిత, లోకేశ్వరి, కనకమ్మ, మల్లెపోగు రాము, కిరణ్, శివకుమార్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రధాని మోడీని కలిసిన మెదక్ ఎంపీ

**దుబ్బాక మార్చి 20(ప్రజాక్షేత్రం):**ప్రధానిమంత్రి నరేంద్ర మోడీని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గురువారం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్చం అందించారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రధానిని శాలువాతో సత్కరించారు. నియోజకవర్గ సమస్యలు ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మెదక్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.



## 'నక్సల్ ముక్త్ భారత్' దిశగా మరో పెద్ద విజయం: అమిత్ షా.


- మోదీ ప్రభుత్వం నక్సల్స్ పై కఠిన వైఖరి
- 2026 మార్చి 31 నాటికి నక్సల్ లేని భారత్



**న్యూఢిల్లీ మార్చి 20(ప్రజాక్షేత్రం):** నక్సల్ రహిత భారత్ దిశగా మరో పెద్ద విజయమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం నక్సల్స్ పై కఠిన వైఖరి అవలంబిస్తోందని అమిత్ షా స్పష్టం చేశారు. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్ రహితంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఛత్తీస్ గఢ్ లో గురువారం రెండు చోట్ల ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో 24 మంది మావోయిస్టులు మృతి చెందారు. గంగలూరు పరిధి అండ్రి అడువుల్లో ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయి మృత్యువాత పడ్డారు. గంగలూరులో జరిగిన ఎదురుకాల్పుల్లో జవాను మృతి చెందాడు. ఘటనాస్థలిలో ఆయుధాలు, పేలుడు పదార్ధాలు స్వాధీనం చేసుకున్నారు. "ఈ రోజు మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్‌లలో మన భద్రతా దళాలు చేసిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 24 మంది నక్సలైట్లు మరణించారు" అని షా ఎక్స్ లో పోస్ట్ చేశారు. లొంగిపోని నక్సలైట్ల పట్ల జీరోటాలరెన్స్ విధానాన్ని కేంద్ర హోంమంత్రి నొక్కి చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశం "నక్సలైట్ల రహితం" అవుతుందని షా అన్నారు. "మోదీ ప్రభుత్వం నక్సలైట్లపై క్రూరమైన విధానంతో ముందుకు సాగుతోంది." అని ఆయన పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం: అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన

- ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏపీ ప్రభుత్వం ముందడుగు
- నేడు ఏపీ అసెంబ్లీలో చర్చ
- కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు




అమరావతి మార్చి 20(ప్రజాక్షేత్రం):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు. చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు. జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ఎస్సీలను గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3గా వర్గీకరించామని, జనాభా, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు. రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పిఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. చివరగా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బుడగ జంగం కమ్యూనిటీని చేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది, దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## రైతులకు సాగునీరు అందించాలి..

- ప్రోటోకాల్ పాటించని ఎమ్మెల్యే కడియం శ్రీహరి..
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య.

**ధర్మసాగర్ మార్చి 20(ప్రజాక్షేత్రం):** రైతులకు సాగునీరు అందించాలనీ, సీనియర్ అని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి ప్రోటోకాల్ పాటించడం తెలియదా అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.దాదాపు 20 సంవత్సరాల వివిధ పదవులను అనుభవించి, సీనియర్ అనీ చెప్పుకుంటున్న కడియం శ్రీహరికి తన పరిధి కాని దేవన్నపేట దేవాదుల పంప్ హౌస్ ను భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను ఆగమేగాల మీద నీటిని విడుదల చేయ్యాలని మోటర్లు ఆన్ చేయడం, అవి మురాయించడం, ఇప్పటివరకు సాగు నీరు అందించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. జిల్లాలో ఇద్దరు మంత్రిమనులు ఉండగా, ఇతర ఎమ్మెల్యే లు ఉండగా వారికి ఎవరికి సమాచారం ఇవ్వకుండా,అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా, హెలికాప్టర్ల లో ఇద్దరి మంత్రులను బ్లాక్ మెయిల్ చేసి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రైతులకు సాగునీరు అందించకుండా ఆయన ఒరిగే పెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు.ఇదంతా కూడా మరో రెండు రోజుల్లో స్పీకర్ కు ఏ పార్టీలో ఉంటానని మెమొరండాన్ని సమర్పించడంలో తడబాటు తనమా అర్థం కావడంలేదని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనాప్పటికీ స్టేషన్ఘన్పూర్ ప్రజలకు కడియం శ్రీహరి తన నియంత పాలనకు జవాబు చెప్పవలసిన అవసరం ఎన్నో రోజులు లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ కడియం శ్రీహరి చేసిన మోసానికి ఆయనకు రాజకీయ సమాధి కట్టాలని దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు.కడియం శ్రీహరి సుదీర్ఘ రాజకీయ అనుభవంలో వారు చేసిన నీచ కృత్యాలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు తగిన గుణపాఠం చెప్పే రోజులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బండారు రవీందర్, కత్ర సోమిరెడ్డి, బొడ్డు ప్రతాప్, లక్కా శ్రీనివాస్, బేరే మధుకర్, పొడిశెట్టి కరుణాకర్,మహేందర్, భూపతి రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రన్నింగ్ కారులో ఎగిసిపడిన మంటలు.. అప్రమత్తమైన డ్రైవర్..



**శంషాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):**నడుస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి అందరూ చూస్తుండగానే కారు పూర్తిగా దగ్ధమైన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెహదీపట్నం వైపు నుండి క్వాలిస్ కారులో డ్రైవర్ పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ హైవే పై ఆరాం ఘర్ వైపు వస్తున్నాడు. సరిగ్గా పిల్లర్ నెంబర్ వన్ 151 వద్దకు రాగానే ఫ్లై ఓవర్ పై క్వాలిస్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన డ్రైవర్ హుటాహుటిన కారులో నుంచి దిగి ప్రాణాలను కాపాడుకున్నాడు. డ్రైవర్ చూస్తుండగానే కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేసింది. ఈ అగ్ని ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అత్తాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంజన్ ఓవర్ హీట్ కావడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు కారణం ఇద్దరు వ్యక్తులు: పవన్ కల్యాణ్

- ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ
- ప్రసంగించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు, మంద కృష్ణ ఎంతో కృషి చేశారన్న పవన్



**హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):**ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఇవాళ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు ఇద్దరు వ్యక్తులు కారణమని... వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. మంద కృష్ణ మాదిగ ప్రారంభించిన ఉద్యమాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని వివరించారు. గతంలో ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని, గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయని వెల్లడించారు. తాను కూడా ఈ విషయంలో ఎంతో ఆసక్తి చూపించానని, ఉన్నతంగా ఆలోచించే దళిత మేధావులను కలిశానని తెలిపారు. తమ పేర్లకు చివర కులాల పేర్లను పెట్టుకోవడం అగ్రవర్ణాల్లోనే చూస్తుంటామని, కానీ మంద కృష్ణ తన పేరు చివరన కులం పేరును పెట్టుకోవడం సాహసోపేతం అని అభివర్ణించారు. ఇక, ఏపీలో మాల కులస్తులు ఎక్కువగా ఉంటారని, తెలంగాణలో మాదిగలు ఎక్కువగా ఉంటారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లోనూ ఆయా కులాల జనాభాలో తేడాలు ఉన్నాయని తెలిపారు. ఇలా ఒక్కో చోట ఒక్కో కులం ఆధిక్యంలో ఉందని, ఈ నేపథ్యంలో వర్గీకరణ చేయడం అనేది ఎంతో సమతుల్యంతో చేయాల్సిన పని అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లును జనసేన తరపున మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

## తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచారు

**జగిత్యాల టౌన్ మార్చి 20(ప్రజాక్షేత్రం):**

ఈ నెల 24న తలపెట్టిన రైతన్నల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక అధ్యక్షులు నల్ల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి చెరకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణరెడ్డి, మారు మురళీధర్ రెడ్డి, పిలుపునిచ్చారు. బుధవారం రోజున మల్లాపూర్ లో రైతులతో మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం అంటూ మాటలు చెబుతూ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా, రైతాంగం ఎదుర్కొంటున్న పసుపు కు మద్దతు ధర, వందశాతం రుణమాఫీ అమలు, రైతు భరోసా అమలు లాంటి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా రైతులు చలో అసెంబ్లీ ముట్టడి పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. *అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతున్న అన్నదాత రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 24న చలో అసెంబ్లీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఆగ్రహించిన రుణమాఫీ కాని రైతులు.. నేను సైతం అంటూ ఎవరికివారు నడుం బిగించి పోరాటడానికి సిద్ధమవుతున్నారు.. పంట పండించడమే కాదు తాము తలుచుకుంటే ప్రభుత్వ మెడలు వంచగలమని నిరూపించడానికి రాజధాని వేదికగా మరో పోరాటానికి సిద్ధమై చలో రాజధాని కి రైతన్న అనే నినాదంతో ముందుకు సాగుతూ రైతులకు ఇచ్చిన హామీలను హామీలులో జాప్యానికి నిరసనగా ఏకమవుతున్నారు.



## వరుసగా.. 4 రోజులు బ్యాంకులు బంద్

**హైదరాబాద్ మార్చి 20(ప్రజాక్షేత్రం):**బ్యాంకు ఖాతాదారులకు అలర్ట్ న్యూస్. వరుసగా 4రోజుల సెలవులు రావడంతో బ్యాంకింగ్ సేవలు పొందాలనుకుంటున్న ఖతాదారులు బ్యాంకులకు పరుగులు పెట్టాల్సివస్తుంది. ఈనెల 22 (నాలుగో శనివారం) 23 (ఆదివారం) 24, 25 బ్యాంకుల సమ్మె కారణంగా బ్యాంకులు పని చేయవు. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (IBA)తో జరిగిన చర్చలు విఫలమవడంతో బ్యాంక్ యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చారు. వచ్చే వారంతో రెండు రోజుల పాటు సమ్మె కారణంగా బ్యాంకుల సేవలు నిలిచిపోనున్నాయి. అయితే బ్యాంకుల సమ్మె కంటే ముందు అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆ తర్వాత మార్చి 24, 25 (సోమ, మంగళవారం) బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులతో పాటు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) మార్చి 23 అర్ధరాత్రి నుంచి మార్చి 25 అర్ధరాత్రి వరకు సమ్మెకు పిలుపునిచ్చింది. యూఎఫ్‌బీయూ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కె.అంజనేయప్రసాద్ , ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ బీఎస్ రాంబాబులు సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంకింగ్రంగం నానాటికీ విస్తరిస్తున్నప్పటికీ తదనుగుణంగా నియామకాలు లేక పనిభారం పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 2013 నుంచి 2024 వరకు లక్షకుపైగా ఉద్యోగులు తగ్గడంతో మెరుగైన సేవలు అందించలేకపోతున్నామని తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకుల పరిరక్షణ కోసమే ఈ సమ్మె చేపడుతున్నట్టు స్పష్టంచేశారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన ఉద్యోగుల పనితీరు సమీక్షించే విధానం, పీఎల్ఐ మార్గదర్శకాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు.




## పొలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**పెద్దపల్లి, మార్చి 20(ప్రజాక్షేత్రం):** జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పొలాలు సరిగా నీటి సరఫరా కొరకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డీ 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదల, పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రత వల్ల ఆవిరిలో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయకట్టు ప్రాంతాల్లో పంట పొలాలకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఎస్సారెస్పీ కాల్వల పై ఎక్కడా నీటి వృథా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, మంథని ఈఈ బాల రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కోసమే రాజీవ్ యువ వికాసం

**ఆత్మకూర్,మార్చి 20(ప్రజాక్షేత్రం):** హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు. కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, అలాగే బీఆర్ఎస్ బిజెపి నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు.



## మానేరు వాగుపై వంతెనకు త్వరలో శంకుస్థాపన




**ఓదెల, మార్చి 20(ప్రజాక్షేత్రం):** ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామంలో రూపు నారాయణపేట నుండి విలాసాగర్ మధ్య మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన అనంతరం భూ సర్వే త్వరగా చేసి బ్రిడ్జి పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. మనం రూపు నారాయణపేట వద్ద గల మానేరు వాగుపై నూతనంగా 80 కోట్ల రూపాయల నిధులతో హై లెవల్ వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఆ వంతెన ద్వారా ఓదెల మండల ప్రజలకు , జమ్మికుంట అలాగే వరంగల్ వెళ్ళే ప్రయాణికులకు చాల మేరకు దూరం, సమయం తగ్గుతుందని అలాగే తరుచూ అటు వైపుగా వెళ్ళే ప్రయాణికులకు సులభతరం అవుతుందని దానికి సంబంధించిన భూ సర్వే నిర్వహించి త్వరలోనే బ్రిడ్జి పనులకు టెండర్ పిలిచి శంకుస్థాపన చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండోస్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకం రమేష్, అంబాల కొమురయ్య, ఆర్ అండ్ బి అధికారులు, సర్వేర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జామపళ్లు అమ్మే మహిళ నాకు ఇన్స్పిరేషన్

గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా వరుస ప్రాజెక్ట్‌లతో బిజీ లైఫ్ గడుపుతోంది. ప్రస్తుతం అమ్మడు రాజమౌళి, మహేష్ కాంబోలో వస్తున్న సినిమాలో ప్రధాన పాత్రలోనటిస్తోంది. మొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో ఈ సినిమా షూటింగ్ జరిగింది. ఈ షెడ్యూల్స్‌లో ప్రియాంక కూడా పాల్గొంది. ఒడిశాలో షూటింగ్ షెడ్యూల్ పూర్తికావడంతో ప్రియాంక మళ్ళీ న్యూయార్క్‌కు బయలుదేరింది. ఇలా వెళ్తూ ప్రియాంక పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. ఆ పోస్ట్‌లో ప్రియాంక తనకు ఇన్‌స్పిరేషన్‌గా నిలిచిన ఒక మహిళ గురించి రాసుకొచ్చింది. దీంతో ఈ పోస్ట్ మరింత హల్‌చల్ చేస్తోంది. ఇంతకీ ఈ పోస్ట్‌లో ఏమని ఉందంటే..

"నేను ఏపీలో షూటింగ్ జరుగుతున్న సమయంలో విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లున్నాను. అప్పుడు జామపళ్లు అమ్ముతున్న ఒక మహిళను చూశాను. నాకు జామపళ్లు అంటే చాలా ఇష్టం. ఆమె దగ్గరకు వెళ్లి కేజీ జామపళ్లు ఎంత అని అడిగాను. ఆమె రూ.150 అని చెప్పింది. నేను ఆమెకు రూ.200 ఇచ్చాను ఆమె చిల్లర కోసం వెతుకుంతే నేను వద్దని చెప్పాను. ఆ రూ.50 ఉంచుకోమని చెప్పి అక్కడి నుంచి కొంచెం పక్కకు వెళ్లాను. కానీ ఆ మహిళ నా సాయం తీసుకోలేదు. నా దగ్గరకు వచ్చి ఆ ఇంకొన్ని జామపళ్లు ఇచ్చి వెళ్లిపోయింది. ఆమె నిజంగా నా మనసు గెలిచింది. పని చేసే మహిళ ఒకరిపై ఆధారపడదు. ఆత్మగౌరవంతో బతుకుతుంది. ఆమెను చూసి నాకు ఇన్ స్పిరేషన్ గా అనిపించింది' అంటూ ప్రియాంక చెప్పుకొచ్చింది. ఆ జామపళ్ల ఫొటోలను కూడా ఆమె పంచుకుంది.






# ఎస్ఎస్ఎంబీ29 నుంచి మరో లీక్..!

ఇండియా టాప్ డైరెక్టర్ రాజమౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ కుమార్‌తో కలిసి సినిమా చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ29 అనే వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ జరుపుకుంటుంది. సాధారణంగానే సినిమా విషయంలో లీకులు కాకుండా జక్కన్న స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకుంటారు. టీమ్ అందరి ఫోన్లను పక్కనబెట్టించేయడం వంటివి అనేక చర్యలు తీసుకుంటాడు. కానీ ఈ ప్రాజెక్ట్ నుంచి మాత్రం వరుస లీక్‌లు అవుతున్నాయి. తొలుత మహేష్ లుక్స్ అంటూ ఓ ఫొటో లీక్ అయింది. ఆ తర్వాత ఒడిశాలో జరుగుతున్న సన్నివేశానికి సంబంధించిన సన్నివేశం అంతా లీక్ అయింది. రిలీజ్ కు ముందే కథ లీక్ అయిపోతుందని ప్రచారం జరిగింది. అప్పటి నుంచి సెట్స్ వద్ద రాజమౌళి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని మూవీ టీమ్ చెబుతోంది. సెక్యూరిటీ టైట్ చేశాడని.. చిన్న లీక్ కూడా ఉండదనే వార్తలు వినిపించాయి. కానీ తాజాగా అదే ఒడిశా సెట్స్ నుంచి మరో ఫొటో లీక్ అయిపోయింది.

ఇందులో మహేష్ బాబు నడుచుకుంటూ వెళ్తున్నాడు. బ్యాక్ నుంచి తీసిన ఈ ఫొటోలో మహేశ్ బాబు చాలా స్టైలిష్ గా కనిపిస్తున్నారు. నేటితో ఒడిశా షెడ్యూల్ పూర్తి అయింది. చివరి రోజు ఇలా లీక్ కావడంతో.. ఇది చూసిన వారంతా అసలు ఎందుకు లీక్ చేస్తున్నారనే ప్రశ్నలు వేస్తున్నారు. కావాలని చేస్తున్నారా.. లేదంటే అనుకోకుండా జరుగుతోందా అని ఆరా తీస్తున్నారు. ఎలా జరిగినా మూవీకి కావాల్సినంత బజ్ ఆటోమేటిక్ గా క్రియేట్ అయిపోతోందని అంటున్నారు ఫ్యాన్స్. కానీ రాజమౌళి సినిమా అంటే లీకులు అనే విషయమే ఉండదు. ఎందుకంటే లీకులు ఇస్తే సినిమాపై హైప్ తగ్గిపోతుందనే విషయం ఆయనకు తెలుసు.

# మరో సినిమాకు నిహారిక రెడీ..



మెగా డాటర్ నిహారిక నటిగా అంతగా రాణించలేకపోయినా నిర్మాతగా మంచి మార్కులు అందుకుంటుంది. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' పేరుతో సొంత బ్యానర్ పెట్టి ఇప్పటికే 'కమిటీ కుర్రోళ్లు' అంటూ ఒక సినిమాను తెరకెక్కించింది. ఈ సినిమా మంచి రిజల్ట్స్ రాబట్టింది. చిన్న నటులతో కొత్త దర్శకుడితో ఈ సినిమాను తెరకెక్కించారు. కానీ ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో పెద్ద సినిమాలకు ఏమాత్రం తీసిపోలేదు. అయితే 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో మంచి హిట్ అందుకున్న నిహారిక ఇప్పుడు ఇంకో సినిమాను నిర్మించడానికి రెడీ అయింది. మానస శర్మ దర్శకత్వంలో ఈ సినిమా రానున్నట్లు ప్రకటించారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌లో మానస క్రియేటివ్ డైరెక్టర్‌గా రెండు సిరీస్‌లకు దర్శకత్వం వహించారు. జీ5 వేదికగా అలరిస్తోన్న 'ఒక చిన్న ఫ్యామిలీ', సోనిలివ్‌లో టెలికాస్ట్ అవుతోన్న 'బెంచ్ లైఫ్' సిరీస్‌లకు మానస దర్శకత్వం వహించారు. ఆమె దర్శకత్వంలో మూడో ప్రాజెక్ట్‌గా ఇప్పుడు ఫీచర్ ఫిల్మ్ రానుంది. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ప్రకటించనున్నారు.

# చైతన్యతో లవ్ అలా మొదలైంది




అక్కినేని హీరో నాగచౌతన్య, శోభిత ధూలిపాళ్ల గతేడాది డిసెంబర్ 4న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. సమంతో విడిపోయిన తర్వాత నాగచైతన్య ఎవరిని పెళ్ళి చేసుకుంటారన్నది అప్పట్లో తీవ్ర చర్చగా మారింది. అదే సమయంలో శోభిత పిక్చర్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఎవరూ ఈ శోభిత అనుకునేలోపే వారి నిశ్చితార్థం అయిపోయింది. అప్పుడే నిశ్చితార్థమా అనుకునేలోపే వాళ్లు మూడుముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు. దీంతో వీరిద్దరి ప్రేమ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వీరి ప్రేమ ఎప్పుడు మొదలైంది? పెళ్ళి దాకా ఎలా ప్రయాణం జరిగింది? శోభితతో ప్రేమే సమంత, చైతన్య విడాకులకు కారణమా? ఇలా అనేక ప్రశ్నలు వినిపించాయి. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత.. తన లవ్ స్టోరీని చెప్పింది.

'ఒకసారి సోషల్ మీడియాలో ఓ వ్యక్తి నాగచైతన్య నిన్ను ఫాలో అవుతున్నాడు. నువ్వు ఎందుకు ఫాలో అవట్లేదు అని అడిగాడు. నేను చైతన్య ప్రొఫైల్ ఓపెన్ చేసి చూస్తే నాతో పాటు 70 మందిని ఫాలో అవుతున్నాడు. నేను కూడా ఫాలో చేశాను. ఆ తర్వాత మా ఇద్దరి నడుమ మెసేజ్ లు నడిచాయి. అలా చాటింగ్ లోనే మేం ఇద్దరం చాలా క్లోజ్ అయిపోయాం. 2022లో మొదటిసారి చైతన్య నా కోసం ముంబైకి వచ్చాడు. అక్కడ ఇద్దరం కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశాం. అప్పటి నుంచే మా డేటింగ్ మొదలైంది. ఆ తర్వాత మా ఇంట్లో వాళ్లను చైతన్య కలిశాడు. నేను కూడా నాగార్జునని కలిశాను. ఇంట్లో వాళ్లు కూడా ఓకే చేసిన తర్వాతనే మేం పెళ్లి చేసుకున్నాం' అంటూ శోభిత చెప్పుకొచ్చింది.

PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070. PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR.
PHONE NUMBER 9177920459, EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330